ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-80	3-85	4-45

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

వస్త్రములలో నాణ్యతకు
పెరిలన్ పర్స్, పెరిలన్ బ్యాంక్లు,
బ్రాకెట్, పిల్లలకు స్కర్టులు, పరికిణీ అన్నిరకాల వస్త్రములు
Modishok DRESSES
జుబ్లీ బస్టాండ్, హైదరాబాద్-1
ఫోన్ నెం. 48077

సంపుటి 7 : సంచిక 275 * సికిందరాబాద్ 12-7-1967 బుధవారం * 6 పేజీలు : 10 పైసలు

భూమిశిస్తువిధానంపట్లనిరసనగా అసెంబ్లీనుండిప్రతిపక్షాలవాకౌట్

భూసంస్కరణల అమలులో ప్రభుత్వ వైఫల్యంపట్ల విమర్శ: రెవెన్యూపద్దులకు సభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 11

రెవెన్యూపద్దులపై అసెంబ్లీచర్చకు నేడు సమాధానమిస్తున్న సందర్భంలో మంత్రి శ్రీ వి.బి. రాజుకూ, ప్రతిపక్ష సభ్యులకూ మధ్య పలుసార్లు వాడోపవాదాలు జరిగాయి.

దాదాపు మంత్రి ప్రసంగమంతా పలువురు సభ్యుల అంతరాయాల మధ్యనే సాగింది.

భూమిశిస్తు విషయంలో ప్రభుత్వం "మొండి" వైఖరి ప్రదర్శించడం పట్ల నిరసనగా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసారు.

ఆ వాకౌట్ అనంతరం రెవెన్యూ పద్దులను సభ ఆమోదించింది.

భూసంస్కరణలను ఒక "భావాల పుట్ట"గా మంత్రి అభివర్ణించడంతో వాగ్వాదం ఆరంభమైంది.

ఆయన అలిధంగా అభివర్ణించగానే ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి.వి.కె. రావు లేచి ఆక్షేపణ తెలిపారు. సభాధ్యక్షుడు ఆక్షేపణను తెల్పినా, పట్టించుకోకుండా శ్రీ సి. వి. కె. రావు తమ ఆక్షేపణ తెలిపారు. ఆవిధంగా అభివర్ణించడం అనుచితమనీ మొత్తం సభనే అవమానపరచినట్లు అవుతుందని శ్రీ సి.వి. కె. రావు అన్నారు.

శ్రీ సి. కుమారస్వామి నివేదికను, అధికార పక్షం కొన్ని నిర్ణయాలనూ చూస్తే భూసంస్కరణలంటే ఏమిటో తెలుస్తుందని మంత్రిని ఉద్దేశించి అతివాద కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ నాగిరెడ్డి అన్నారు.

తమ ప్రసంగాన్ని అంతరాయం కల్పిస్తున్నారని రెవెన్యూ మంత్రి ఆక్షేపణ తెలిపారు. తాను చెప్పేదేదో పూర్తిగా వినకుండా మధ్యలో అడ్డురావడం సరికాదు. ప్రసంగం ఇంకా ఆరంభ దశలోనే ఉన్నదని శ్రీ వి. బి. రాజు అన్నారు.

అది అప్పటికే "పట్టాలుతప్పిన"దని శ్రీ సి. వి. కె. రావు వ్యాఖ్యానించినట్టు వినిపించినది.

తాను ఉపయోగించిన "భావాల పుట్ట" అనేపదాన్ని సమర్థించుకుంటూ జమీందారీ, జాగీర్దారీలను రద్దుచేయడంతో ఆరంభించి భూసంస్కరణల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో ముందడుగు వేశాయని శ్రీ వి.బి. రాజు చెప్పారు. భూకమతాలపై గరిష్ఠ పరిమితులు నిర్ణయించారు. కౌల్దారీ రక్షణకు ముఖ్యంగా తెలంగాణాలో ఏర్పాటు జరిగాయని ఆయన చెప్పారు.

గరిష్ఠ పరిమితుల నిర్ణయి మూ, కౌల్దారీ చట్టమూ కూడా సంపన్న వర్గాలకేలాభం చేకూర్చాయని శ్రీఅన్నదాత మాధవరావు (జ. సం) అనగా వాస్తవంగా దుక్కిదున్నేవానికి భూమి సంపదే జరగలేదని శ్రీ గోవిందరావు (క) అన్నారు.

మంత్రి మళ్ళీ తమ ప్రసంగం కొనసాగిస్తూ ఇంతవరకు అమలు పరచిన భూసంస్కరణల ఫలితంగా చిన్న చిన్న కమతాలుకలిగాయనీ ఏర్పడినదని చెప్పారు. ఆక్రమములను బాగుచేసుకొని అధికోత్పత్తి సాధనపై తమ శక్తిని కేంద్రీకరించడం ఇక వారి కర్తవ్యమని ఆయన చెప్పారు.

దానిపై మళ్ళీ శ్రీ నాగిరెడ్డికి, ఆయనకూ మధ్య వాదన జరిగింది. కొద్ది మంది అధీనంలోనే భూమి కేంద్రీకృతం కాకుండా నివారించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనలేదనే తమ విమర్శకు సమాధానం రాలేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు. సభకు అధ్యక్షత వహించిన డిప్యూటీ స్పీకర్ పలుసార్లు విజ్ఞప్తి చేసినా శ్రీ నాగిరెడ్డి తమ ప్రసంగం కొనసాగించారు. కుమరప్ప నివేదికకు కానీ, కరాచీ కాంగ్రెస్ తీర్మానాలకుకానీ మంత్రి అభిప్రాయాలు అనుగుణంగా లేవని శ్రీ నాగిరెడ్డి అన్నారు. మధ్యదళారీలు లేకుండా చేయడానికి గతంలో ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరించే యత్నాలకుకూడా ఆయన అభ్యంతరం తెలిపారు. నాగపూర్ కాంగ్రెస్ తీర్మానం అమలుకు ఏమి చర్యలు గైకొన్నారని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు.

ఆ దశలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొన్నా ప్రయోజనం లేకపోయింది. మంత్రి ప్రసంగానికి అంతరాయంకల్పించకుండా చూడడంలో సహకరించరాదని ఆయన సూచించారు. దానితో శ్రీ సి.వి.కె.రావు,తదితరులూ అభ్యంతరాలు

(మిగతా 6వ పేజీలో)

అస్సాం మెయిలు ప్రమాదంలో 8 మందికి గాయాలు

గౌహతి జూలై 11 (పి.టి.ఐ)

అస్సాం అస్సాంలో ఖట్ ఖాటీ, లోకాజన్ స్టేషన్ల మధ్య అస్సాం మెయిలు పట్టాలు తప్పిన ప్రమాదం సంభవించి 8 మంది గాయపడినారు. ఇంజను, కొన్ని బోగీలు, పట్టాలు తప్పాయి.

లుమ్‌డింగ్ స్టేషన్ నుండి, వైద్య నిబృందంతో ఒక రైలు ప్రమాదం జరిగిన ప్రదేశానికి బయలుదేరింది.

తపాలా సౌకర్యాలపై దర్యాప్తునకు కమిటీ

న్యూఢిల్లీ, జూలై 11 (పి.టి.ఐ)

తపాలా సౌకర్యాలపై దర్యాప్తు జరపడానికి ఒక విచారణ కమిటీని నియమించనున్నట్టు కమ్యూనికేషన్స్ మంత్రి డాక్టర్ రామసుభాగ్ సింగ్ నేడు ప్రకటించారు.

ఈ కమిటీలో నిపుణులైన అధికారులు అనధికార ప్రముఖులు ఉంటారని ఆయన అన్నారు. తమ మంత్రిత్వశాఖ పద్దులపై లోక్‌సభలో చర్చకు సమాధానమిస్తూ డాక్టర్ రామసుభాగ్ సింగ్ పై విషయం చెప్పారు.

స్టేట్ మంత్రులతో ప్రధాని-చర్చలు

న్యూఢిల్లీ, జూలై 11 (యు.ఎన్.ఐ)

ప్రధాని శ్రీ మతి ఇందిరాగాంధీ నిన్న కేంద్ర మంత్రివర్గంలోని స్టేట్ మంత్రులను కలుసుకొని దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చలు జరిపారు.

జెరూసలేమ్‌పై సమితి తీర్మానానికి ఇజ్రాయిల్ తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి, జూలై 11 (పి. ఎస్. పి. ఎ. పి)

జెరుసలేమ్ నగరాన్ని కలిపివేసుకోవటాన్ని వ్యతిరేకిస్తూ జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని ఇజ్రాయిల్ తిరస్కరించింది. నగర మంతటికీ ఒకే పరిపాలనా వ్యవస్థ నెలకొల్పేచర్యలను కొనసాగించదలచినట్టు ఐక్యరాజ్య సమితికి ఇజ్రాయిల్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

సమితి తీర్మానానికి ఇజ్రాయిల్ పంపిన సమాధానాన్ని ఉథాంట్ నేడు ప్రకటించారు. నేటిరాత్రి జనరల్ అసెంబ్లీ పశ్చిమ ఆసియా సంక్షోభంపై తిరిగి చర్చించనున్నది. సమితి చర్చలో తమ చర్యలను సమర్థించుకోవటానికై ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి నేడు ఇక్కడికి వస్తున్నారు.

జనరల్ అసెంబ్లీలో తీర్మానం "జెరూసలేమ్ నగరాన్ని ఇజ్రాయిల్ కలిపివేసుకోవటం" అన్న భావం అర్థరహితమని జెరూసలేమ్ నగరంలోని పాతవాడలను మిగిలిన ప్రాంతాన్ని కలిపి ఒకే మునిసిపల్ నగరంగా పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు చేయదలచినట్టు ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి స్పష్టంచేశారు.

జెరూసలేమ్‌పుణ్యక్షేత్రంపట్ల అన్ని కల వివిధ మత వర్గాల ప్రతినిధులతో నిర్మాణాత్మకమైన చర్చలనుఇజ్రాయిల్ ప్రభుత్వం తలపెట్టిందని ఆయన అన్నారు.

జెరూసలేమ్ నగరంలోని పవిత్ర స్థలాలకు భద్రతకు 1948 తర్వాత జోర్డాన్ ఆక్రమణలో ఉన్న కాలంలో ధ్వంసమైన అత్యాచారాలకు గురి అయిన పవిత్ర ఆలయాల భవనాల పునర్నిర్మాణానికి ఇప్పటికే చట్టం చేయడం జరిగిందని ఆ సమాధానంలో ఇజ్రాయిల్ తెలిపింది.

జెరూసలేమ్ నగరంలో పాతవాడల (ఇటీవలి దాకా జోర్డాన్‌కు చెందిన ప్రాంతం)లోఆరోగ్య సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను నిర్బంధ విద్యను ప్రవేశపెట్టడానికై గైకొన్న చర్యలను ఆ లేఖ వివరించింది.

ప్రాచీనమైన చరిత్రాత్మకమైన ఈ పుణ్యక్షేత్రాన్ని అవిభక్త నగరంగా శాంతి ఆధ్యాత్మిక వాతావరణంలో పెంపొందించే అవకాశ మిస్తున్నందుకు ప్రపంచ యూదులు సంతోషించగలదని తాము విశ్వసిస్తున్నట్టు ఇజ్రాయిల్ పేర్కొన్నది.

ఫీజు హెచ్చింపును ప్రతిఘటించడానికి విద్యార్థుల కమిటీ

హైదరాబాద్ జూలై 11

ఫీజు హెచ్చింపును ప్రతిఘటించడానికి ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన వివిధ కాలేజీల విద్యార్థులు ప్రతినిధులు కలిసి ఒక కార్యాచరణ సంఘంఏర్పాటు చేసుకున్నారు.

శ్రీ హనుమదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫీజులో మితిమీరిన హెచ్చింపును ఖండించి పోరుచేయవలసినదిగా యూనివర్సిటీ అధికారులను కోరారు.

ఫీజు హెచ్చించ వలసినదిగా యూనివర్సిటీని ఆదేశించినందుకు ప్రభుత్వాన్ని కూడా వారు విమర్శించారు. యూనివర్సిటీ ఆర్థిక చిక్కులను తొలగించడానికి వెంటనే నిధులు సమకూర్చాలని కోరారు.

ప్లాంటిలా సిబ్బంది సమ్మె విరమణ

బొంబాయి జూలై 11 (పిటిఐ)

బొంబాయి రేవులో "ప్లాంటిలా" సిబ్బంది 14 రోజులుగా జరుపుతున్న సమ్మెను విరమించి రేపు ఉదయం 8 గంటలకు తిరిగి పనిలో ప్రవేశిస్తారని నేటి రాత్రి అధికారికంగా ప్రకటించారు.

సిబ్బంది ఓవర్ టైమ్ అలవెన్స్ సమస్యపై అంగీకారం కుదిరినదని పోర్ట్ ట్రస్ట్ అధికారులు. కార్మికసంఘం విడివిడిగా జారీ చేసిన ప్రకటనలలో తెలియచేసారు.

మధ్యప్రదేశ్‌లో మద్యనిషేధం రద్దు

భోపాల్ జూలై 11 పిటిఐ

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

వ్యయకర్తన చర్యగా శాసనమండలి రద్దు

బడ్జెట్‌పై చర్చ సమయంలో మక్దూమ్ మొహియొద్దీన్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 11

శాసనమండలివల్ల ఎట్టి ప్రయోజనం లేదనీ దీనికి వ్యయమవుతున్న ధనం వృథాగా పోతున్నదనీ కాబట్టి దీనిని రద్దుచేయాలనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మక్దూమ్ మొహియొద్దీన్ కోరారు.

శాసనమండలిలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొంటూ మక్దూమ్ నేడు పైవిధంగా అన్నారు.

శాసనమండలి ఉపసభాపతి శ్రీ యం. ఆనందం, చర్చను ప్రారంభిస్తూ కరువుపరిస్థితి పెంచుటకు పోలవరం వల్ల ధరల పెరుగుదల సమస్య పరిష్కారం కాదనీ, ధరల పెరుగుదలను అరువులో పెట్టడానికై చర్చలు గైకొనాలని అన్నారు. ఆహార ధాన్యాలు తదితర వ్యవసాయోత్పత్తుల వ్యాపారానికి ప్రభుత్వం అధ్యక్షత కార్పొరేషన్ నెలకొల్పాలన్న ప్రతిపాదన పట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు.

కేంద్రప్రభుత్వం, మనరాష్ట్రంలో నెలకొల్పిన పరిశ్రమలలో రాష్ట్రేతరులనే ఉన్నతాధికారులుగా నియమించిన దాదాపు వల్ల జనాభాసెలిగిపోవడమేగాక ఇళ్ళు అద్దెకుకూడా దొరకకుండా పరిస్థితి తారుమారైపోయినదని శ్రీ ఆనందం అన్నారు. ఈ పరిశ్రమలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించాలని ఆయన సూచించారు. ఉక్కుఫ్యాక్టరీకి బదులుగా వ్యవసాయంపై అధారపడిన పరిశ్రమలను నాలుగైదింటిని నెలకొల్పాలని కేంద్రంపై రాష్ట్రప్రభుత్వం ఒత్తిడిచేయటి మంచిదని ఆయన అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఎదుర్కొంటున్న ఆర్థిక దుస్థితిని గురించి ప్రస్తావించి, ఉస్మానియా అధ్యాపకులు యు.జి.సి.స్కేళ్ళకు బదులు. వాటి స్కేళ్ళపై వేతనాలు తీసుకొనడానికి సమ్మతి తెలిపారని శ్రీ ఆనందం సూచించారు. భూమిపై పన్ను సమానంగా ఉండాలనీ, నీటి సరఫరాచార్జీలు మధ్యతరగతి వారికి విధించిన విధంగానే ఉండాలనీ, ఆయన సూచించారు.

అమ్మకపన్ను విధించే పద్ధతిని క్రమబద్ధం చేయాలనీ చక్కెర వస్త్రాలు పొగాకుపై కేంద్రం వసూలుచేస్తున్న అమ్మకంపన్ను మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా హెచ్చు వాటా ఇవ్వాలనీ శ్రీ ఆనందంకోరారు.

అనంతరం శ్రీ మక్దూమ్ మొహియొద్దీన్ ప్రసంగిస్తూ కేంద్రంలో మూడు రాష్ట్రంలో మూడు ప్రభుత్వం బడ్జెట్ సమర్పించిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవని అన్నారు.

జంటనగరాలలో రేషన్ దుకాణాల ద్వారా జరుగుతున్న ఆహార ధాన్యాల చక్కెర తదితర పదార్థాల సరఫరా లోపభూయిష్ఠంగా ఉన్నదని మక్దూమ్ అన్నారు. మూడు వారాలుగా తనకు అవసరమైన ఈ పదార్థాలను బ్లాక్ మార్కెట్‌లోనే ఖరీదు చేయవలసి వస్తున్నదనీ, చక్కెర రేషన్ దుకాణాలలో లభించడం లేదు కాని బ్లాక్ మార్కెట్‌లో 3 రూపాయలకు కిలో చొప్పున విరివిగా లభిస్తున్నదని మక్దూమ్ చెప్పారు.

ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపాదిస్తున్న పన్నులకు బదులు కేంద్రం ఇచ్చిన రూపాల తిరిగి చెల్లింపు విషయంలో ఈ రుణాలపై వడ్డీ చెల్లింపువిషయంలో మారుటోరియమ్ ప్రకటించాలని

(మిగతా 6వ పేజీలో)

చైనీస్ గెరిల్లా సైన్యం సిక్కిమ్, భూటాన్ సరిహద్దుకు తరలింపు

అభ్యాసాత్మక సైనిక చర్యలు ప్రతిరోజూ జరుగుతున్నట్టు మాస్కో రేడియో వెల్లడి

టోక్యో జూలై 11 (పిటిఐ)

పర్వత ప్రాంతాలలో యుద్ధం చేయడంలో ప్రత్యేక శిక్షణ పొందిన ఒక డివిజన్ సైన్యాన్ని చైనీయులు భూటాన్, సిక్కిమ్ సరిహద్దులకు చేరువగా తరలించారనీ ఆ దళాలు దాదాపుగా ప్రతి రోజూ ఆ ప్రాంతంలో అభ్యాసాత్మకంగా సైనిక చర్యలు జరుపుతున్నాయనీ మాస్కో రేడియో జపాన్ భాషలో చేసిన వార్తా ప్రసారం వెల్లడించింది.

హనోయిలో రేడియో ప్రసారంచేసిన ఈ సమాచారాన్ని జపాన్ పత్రిక "ఆసామ్ సింబమ్" ప్రకటించింది.

సిక్కిమ్ భూటాన్‌ల విషయంలో తమ రాజ్యవిస్తరణ లక్ష్యాలను సాధించేయత్నాలను చైనీస్ నాయకులు ఇనుమడింప చేస్తున్నారని మాస్కో రేడియో ప్రకటించింది.

అని మాస్కో రేడియో పేర్కొన్నది.

భూటాన్ సిక్కిమ్ రాజ్యాలు ఆందోళన చెందుతున్నాయనీ సరిహద్దు గుర్తుగానాటిన స్తంభాలపై సిక్కిమ్‌లో నుండి కనిపించే వైపున సైతం మావో బొమ్మలు వేసివున్నాయనీ మాస్కో రేడియో వెల్లడించింది.

త్వరలోనే రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి సమృద్ధి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 11

విద్యుచ్ఛక్తి పథకాలకై ఇంతవరకు భారీఎత్తున చేసిన ఖర్చు ఫలించనున్నదనీ అనతికాలంలోనే రాష్ట్రంలో అవసరాలకు సరిపడినంతగా విద్యుచ్ఛక్తిసరఫరా కాగలదని ముఖ్యమంత్రి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

ఆరుకోట్ల పదిహేను లక్షల రూపాయల మేరకు విద్యుచ్ఛక్తి శాఖ పద్దులను ప్రవేశపెడుతూ మంత్రి పైవిధంగా అన్నారు.

గతకొద్దిసంవత్సరాలలోమనరాష్ట్రం విద్యుచ్ఛక్తి కొరతకు గురిఅయిందనే సంగతి గౌరవసభ్యులకుతెలుసు. విద్యుచ్ఛక్తి అవసరాలకు తగినంత స్థాపిత శక్తి లేకపోవడం మూలంగాను అనావృష్టి కారణంగా ఉత్పాదకశక్తి తగ్గిపోయినందువల్లను విద్యుచ్ఛక్తి వాడకంపై నిర్బంధాలు విధించవలసి వచ్చింది.

శివ ప్రణాళిక అంతం అయ్యేనాటికి అవసరమైన 482 మెగావాట్ల శక్తిని సాధించడంజరగలేదు. మూడవ ప్రణాళిక అంతం అయ్యేనాటికి రాష్ట్రంగా అవసరమైన విద్యుచ్ఛక్తి, 258 మెగావాట్లకు మించలేదు. అది ఇప్పుడు క్రమంగా పెరుగగలదని భావించి బడుతున్నది. నాలుగవప్రణాళిక విద్యుచ్ఛక్తి సర్వే నివేదికనుపరించి 1970-71 అంతం అయ్యేనాటికి 944 మెగావాట్లు అవసరం కాగలదనిఅంచనాబడుతున్నది.

నాలుగవ ప్రణాళిక అంతం అయేనాటికి అవసరం కాగలదని భావించబడుతున్న 944 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడానికిగాను1227 మెగావాట్ల స్థాపితశక్తి కావలసి ఉంటుంది. అమలులో ఉన్న పథకాలను పూర్తిచేసినట్లయితే 982 మెగావాట్ల స్థాపితశక్తి మాత్రమే లభించగలదని అంచనాబడుతున్నది. నాలుగవ ప్రణాళిక అంతంఅయ్యే నాటికూడా 246 మెగావాట్ల మేరకు స్థాపితశక్తి తక్కువ కాగలదు. విద్యుచ్ఛక్తి సరఫరాకు, అవసరాలకు మధ్యగల తేడాను తొలగించేందుకు ఈ క్రింది పథకాలు పరిశీలింపబడుతున్నాయి.

నాగార్జునసాగరు వద్ద పంపు ద్వారా నిలువచేసే పథకం(ఒక్కొక్కటి 2 × 50 మె.వా. శక్తిగలది) 100 మెగావాట్లు కొత్తగూడెంలో మూడవ దశ క్రింద అదనపు సెట్టు 110 మెగావాట్లు విజయవాడలో క్రొత్త సెట్టు 50 నుండి 60 మెగావాట్లు రామగుండం విస్తరణ పథకం 200 మెగావాట్లు.

విద్యుదుత్పాదన కోసం నాలుగవ పంచవర్ష ప్రణాళికలో నిర్మించిన లక్ష్యాలను సాధించడమే కాకుండా నాలుగవ ప్రణాళిక విద్యుచ్ఛక్తి సర్వే ప్రకారం పర్యవేక్షణలని భావించిన కొరతను తీర్చడానికి కూడా 17000 కోట్ల రూపాయల ప్రణాళికా కేటాయింపుపైన సుమారు 70.00 కోట్లు అదనంగా అవసరమౌతాయి.

1967-68లో కొత్తగా రెండవ దశలోని రెండు యూనిట్లు,ఎనువసీలేరు ప్రాజక్టు రెండుయూనిట్లు పనిచేయడం ప్రారంభించడంతో గ్రిడ్డుకు అదనంగా సుమారు 240 మెగావాట్ల ఉత్పాదక శక్తి పెరగగలదని అంచనాబడుతున్నది. ఇందువల్ల 1967-68అంతానికి రాష్ట్రంలోని మొత్తం స్థాపితశక్తి 652 మెగావాట్లుకాగలదు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో సాధించిన అభివృద్ధి 1967-68లో వాటికోసం చేసిన కేటాయింపులు ఈ క్రింద ఇవ్వబడినాయి

కొనసాగుతున్న పథకాలు

(1) ఎగువసీలేరు జలవిద్యుత్ పథకం క్రింద 1967-68లో ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు పనిచేయడం ప్రారంభిస్తాయని అంచనాబడుతున్నది. 1967-68 బడ్జెటు అంచనాలలో ఈపథకం కోసం రూ.280.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

బలిమెల డాము నిమిత్తం ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రభుత్వాలు రెండూ సమాన వాటాలలో ఖర్చు భరిస్తాయి. 1200 కోట్ల రూపాయలు ఇంకా 9.00 కోట్ల రూపాయలు డాము స్థలంవద్ద ఆంధ్ర పవర్ హౌస్ కాలూకు సివిల్ పనులకు రేయ ఖర్చుకుగాను 60.00 లక్షల రూపాయలను నాలుగవ ప్రణాళికా కాలంలో పథాల వారీగా చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ పథకం కోసం 1967-68 బడ్జెటు అంచనాలలో రూ. 250.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

శ్రీశైలం జలవిద్యుత్‌పథకం మొదటి దశలో ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల నాలుగు యూనిట్లను స్థాపించడానికి, అవసరమైన ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్ స్టేషన్లు నిర్మించే ఏర్పాటు చేయడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. ఈపథకం సివిల్ పనులను శ్రీశైలంలోని చీఫ్ ఇంజనీరు అమలు పరుస్తున్నారు. పథకంలో ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్ స్టేషన్ల నిర్మాణం భాగం పనిని రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు అమలు పరుస్తున్నది.

1967 సంవత్సరంనుండి ప్రారంభ మధ్యే పనికాలంలో కాపరుడాముల మధ్య ప్రాంతంలో నీరు తోడిపోసేపని కాలువ లోతుభాగంలో పునాదులు త్రవ్వేపని డ్రిల్లింగు గ్రౌటింగు పనులు దేపట్టాలని సంకల్పించబడింది. కాలువ లోతుభాగంలో కాంక్రీటుచేసే పనిని వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టడానికి ఉద్దేశించబడింది.

ట్రాన్సుమిషను, సబ్ స్టేషన్లు ఈ పథకంలో కేటాయించబడిన ట్రాన్సుమిషను లైన్లలో ముఖ్యంగా

(మిగతా 6వ పేజీలో)

డి.ఆర్.గాడ్గిల్‌కు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్ష పదవి?

న్యూఢిల్లీ జూలై 11 (పి. టి. ఐ).

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ డి.ఆర్. గడ్గిల్ నిన్న ఇక్కడ ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ పదవికి డాక్టర్ గాడ్గిల్ నియమించే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై ఆత్మాహుతికి రామమోహన్ నిర్ణయం

హైదరాబాద్, జూలై 11 (పి.టి.ఐ)

ఇదివ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్నంలో స్థాపించాలనికోరుతూ శ్రీమతి మరువాడ సీతాదేవి కాకినాడలో గత నెల 26వ తేదీ ప్రారంభించిన అమరణ నిరాహారదీక్ష నేడు 14 వ రోజులో ప్రవేశించినది. ఆమె పరిస్థితి గురించి ఆందోళనకు ఆస్కారంలేదని వేడుకకు అధికారికంగా అందిన వార్తలు బట్టి తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా, విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన గురించి కేంద్రప్రభుత్వం ఉలోగా ఒక నిర్ణయానికి రానిపక్షంలో ఈనెల 21వ తేదీన శ్రీ మరువాడ రామమోహన్ "ఆత్మాహుతి" నిశ్చయించుకున్నారని కాకినాడ నుండి సమాచారం అందినది. శ్రీ రామమోహన్ శ్రీమతి సీతాదేవి కుమారుడు.

ఈ నెల 4వ తేదీ కాకినాడలో జరిగిన బహిరంగసభలో శ్రీమతి సీతాదేవి నిరాహారదీక్షను బలపరచాలని రాష్ట్రంలోని మహిళలకువిజ్ఞప్తిచేస్తూ తీర్మానం ఆమోదించారు.

శ్రీ రామమోహన్ "ఆత్మాహుతి" నిర్ణయం దృష్ట్యా, పరిస్థితి చేయిదాటిపోకముందే కేంద్ర ప్రభుత్వం జాగ్రతపడం చేయాలని ఆ తీర్మానం కోరుతున్నది.

తీర్మానం ప్రతిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి పంపారు.

విద్యుచ్ఛక్తి బోర్డులో అక్రమాల దర్యాప్తుకై అభ్యర్థన

బడ్జెట్ పద్దులపై అసెంబ్లీలో చర్చ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 11

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు వ్యవహారాలను ఆమూలాగ్రం పరిశీలించడానికి దానిలోని అవకతవకలను సరిదిద్దడానికి అవసరమైన సూచనలను చేయడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని రాష్ట్ర అసెంబ్లీలో డెమొక్రాటిక్ ఫ్రంట్ కార్యదర్శి శ్రీ టి. పురుషోత్తమరావు నేడు కోరారు.

విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై నేడు అసెంబ్లీలో చర్చను ప్రారంభిస్తూ ఈ బోర్డులో అన్నీ అక్రమ వ్యవహారాలే జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

అతి చవకగా ఉత్పత్తి చేయడానికి వీలుండి, ఆర్థికంగా మంచి లాభసాటియైన జల విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలనికూడా శ్రీ పురుషోత్తమరావు కోరారు. కాని విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ప్రభుత్వం అనవసరంగా అధిక ప్రాధాన్యం ఎందుకు ఇస్తున్నదో అర్థం కావడంలేదని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం ఎంత అవసరమో మన ప్రభుత్వం గుర్తించలేదని ఆయన ఎత్తి పొడిచారు.

శ్రీ పురుషోత్తమరావు విద్యుచ్ఛక్తి బోర్డులోని అనేక అక్రమాలను వివరించారు. విశాఖపట్టణంలోని ఉక్కుఫ్యాక్టరీకి అగ్రిమెంటు లేకుండా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం వల్ల బోర్డుకు లక్షన్నర రూపాయలు నష్టం వచ్చిందని ఆయన అన్నారు. ఆ విషయ సందర్భాలలో బిల్లులనుకూడా సవరణలు చేయడంలేదని, దీనివల్ల బోర్డు విపరీతంగా నష్టపోతున్నదని, ఈవిషయాన్ని ఆడిట్ నివేదికలోకూడా పేర్కొన్నారని ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో నెలకొల్పినట్టు మన రాష్ట్రంలోకూడా కొన్ని భారీవిద్యుచ్ఛక్తిఉత్పాదనాకేంద్రాలనుఎందుకునెలకొల్పడంలేదోఅర్థంకావడంలేదనిపురుషోత్తమరావుఅన్నారు. అటు జలవిద్యుచ్ఛక్తికీ, ఇటు తాపవిద్యుచ్ఛక్తికీ అవసరమైన సహజవనరులు మన రాష్ట్రంలో కొల్లలుగాఉంటే, ఉత్పత్తికేంద్రాలు నెలకొల్పడానికిఅనువైన అతిచక్కని ప్రదేశాలు కూడా ఉన్నాయి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో గట్టిగా ప్రయత్నంచేయాలి అని ఆయన సూచించారు.

వెలుగులోనే చీకటి

రాష్ట్రంలో తాప విద్యుచ్ఛక్తిలో చాలా భాగం ఖమ్మం జిల్లాలోనే

(మిగతా 6వ పేజీలో)

పంచాంగం

బుధవారం, జూలై 12

స్వస్తిశ్రీ చాంద్రమాన క్లవంగ నామ సంవత్సర ఆషాఢ శుక్ల పంచమి, సాయంత్రం గం 2-43 నిముల వరకు. తదుపరిషష్ఠి. పుష్య సాయంత్రం గం 5-56 నిముల వరకు. తర్వాతఉత్తర వర్జ్యం రాత్రి గం 10-44 నిముల నుండి గం12-15 నిముల వరకు.

ఆంధ్రభూమి

బుధవారం, 12 జూలై, 67

అరేబియా ఒంటె వ్యూహపు ప్రమాదం

చద్మవేషాలలో తమవారిని నిగూఢంగా పరదేశాలలో ప్రవేశపెట్టి అనువైన సమయంలో వారి సహాయంతో ఆ దేశాలను జయించే రాజకీయ వ్యూహం అతిహాసిక యుగం నాటిదైనా ఇంకా చెలామణిలో ఉన్నట్లే కనిపిస్తున్నది. ప్రతి యుగానికి కొన్ని కట్టుకథ లుంటాయి. అలాగే ఈ అణ్వస్త్ర యుగంలోను, మన దేశంతోసహా ప్రపంచమంతటా రాజకీయ రంగంలో రాజకీయ వాదులు తమ స్వప్రయోజనాలకై కొన్ని పుక్కిటి పురాణాలను మరుగుపడకుండా ఎప్పటికప్పుడు ప్రచారంలో ఉండేట్లుగా చూస్తుంటారు. జీవితానుభవం అవి మిథ్యా అని ఎంతగా చాటి చెబుతున్నా అమాయకులైన ప్రజలు తలొగ్గుతూనే ఉంటారు.

కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలను దుయ్యబట్టడం హర్షదాయకమైన విషయం కాదు. కేంద్రంలోను రాష్ట్రాలలోను జాతీయ ప్రభుత్వాలు అధికారంలోఉండి, ప్రజా శ్రేయస్సే పరమలక్ష్యంగా భావించే ఆదర్శాలతో మెలిగినంతకాలం ఎవరు పరిపాలించినా ఒక లేనని గాంధీజీ మూడున్నర దశాబ్దాల క్రితం చెప్పారు.

వేడుపడైనా దైవమహిమవల్ల గాంధీజీసజీవులుగాఉండటం సంభవిస్తే ఆయన ఎంతో ఆవేదనకు గురికాగలరనటంలో సంశయంలేదు. నేడు అధికార స్థానాలలో ఉన్న పలువురు కాంగ్రెస్ వాదులను గుర్తుపట్టలేక పోయేవారు. అలాగే ఆ కాంగ్రెస్ వాదులలో పలువురు ఆయనను గుర్తించకలిగేవారే కాదు. ఈకొత్తతరాన్నిచూచిఆయనకు విస్మయం కలిగిఉండేది. ఈ మార్పు యుగధర్మం అన్న సూక్తివల్ల ఆయనకు ఊరట కలిగేదేకాదు.

నేటి కాలం వైరుధ్య పూరితమేకాక జుగుప్సాకరమని చెప్పకతప్పదు. అటువికుల వాయకుడైన మావోను ఆరాధ్యదైవంగా భావించే తీవ్రవాద కమ్యూనిస్టులు ఆవిర్భవిస్తారని ఆయన ఊహించగలిగే వారేనా అన్నది సంశయాస్పదం.

ప్రజల కష్టనిష్ఠూరాలపట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరితో వేసారిపోయిన ప్రజలు ఆపార్టీకి వ్యతిరేకంగా వోటుచేసారు. అది కాంగ్రెస్ ధోరణికి వ్యతిరేకతగా భావించాలేకాని మిగిలిన పాటన్నిటినట్ల అనుకూలత అని అనుకోరాదు.

నిరసన సూచకంగా వోటు చేసినందువల్ల ఏవిధమైన మార్పు రాలేదు. ఈ ఎన్నికలనుండి కాంగ్రెస్ వాదులు ఏ గుణపాఠాన్ని నేర్చుకోని సరిదిద్దుకొనే యత్నం చేయనేలేదు. దానికి కారణం ఇప్పుడు వ్యక్తమౌతున్నది. పరస్పరవిరుద్ధ ధోరణులు కల విభిన్న పక్షాలతోకూడి మిశ్రమ ప్రభుత్వాలలోని ఆయా పార్టీలు ఈ దేశానికి, పరిస్థితులకు సంబంధంలేని సిద్ధాంతాల మోజుతో కలహాలకు దిగుతారనీ, అనతికాలంలోనే ఆ ప్రభుత్వాలు కూలిపోతాయనీ కాంగ్రెస్ వాదులకు దివ్యదృష్టివల్ల తెలిసినట్టు కనిపిస్తున్నది.

కాంగ్రెస్ అగ్రనాయకులు ప్రధానమైన ఒక అంశాన్ని గురించి పట్టించుకోలేదు. విషసర్పంతో పోల్చతగిన రాజకీయ పార్టీ ఒకటి ఉన్నదీ. దిగుమతులపై ఎన్ని ఆంక్షలున్నా వారు తమ సిద్ధాంతాలను, అంతర్గతంగాకల్లోలాలను ప్రేరేపించడానికి వ్యూహాలను ఒకానొక దేశంనుండినిరాఘాటంగా దిగుమతి చేసుకో కలుగుతున్నారు. ప్రభుత్వం వస్తువుల దిగుమతి నిరోధించగలదు కాని సిద్ధాంతాలు వ్యూహాల దిగుమతి విషయంలో చేయగలిగిన దేముంటుంది?

పశ్చిమ బెంగాల్‌లో నేడు శత్రు దేశం ప్రచ్ఛన్న రూపంలో ప్రవేశపెట్టిన ఒక శక్తి ఉన్నది. అది అధికార స్థానంలో ప్రవేశించి శాంతి భద్రతల విచ్ఛిత్తికి మార్గాన్ని సుగమం చేస్తున్నది. గాంధేయవాది అయిన ముఖ్యమంత్రి ఈ విషయం గుర్తించేప్పటికే పరిస్థితి చెయిదాటిపోయినది. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. నక్సల్‌బారిలో క్రమేణా శాంతి నెలకొంటుందని వారుభయులూ హామీ ఇస్తున్నారు ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుకు వేరే యోచనలున్నాయి. గిరిజన తెగలతో కూడిన అక్కడి రైతులు భూసంస్కరణల విషయంలో హిరణ్యాక్షవరాలు కోరుతున్నారు. ధనుర్బాణాలు, తుపాకులతో బెదరిస్తూ వారు అడుగుతున్న కోర్కెలకు అంగీకరిస్తే శాంతి నెలకొంటుంది.

ఆలా జరిగే పక్షంలో కొద్దిపాటి భూకామందులతో సహా మిగిలిన వర్గాల వారందరూ అక్కడ నుండి పారిపోవలసి వస్తుంది. శ్రీ జ్యోతిబాసు తమ ప్రచ్ఛన్న శక్తిని రంగంలో ప్రవేశపెట్టారు. అధికార యంత్రాంగపు కీలకాలన్నీ ఆయన చేజిక్కించుకొన్నట్టు కనిపిస్తున్నది.

తూర్పు యూరప్ దేశాలన్ని రష్యాకు పాదాక్రాంతం కావటానికి దారితీసిన ఈ ప్రచ్ఛన్న శక్తుల వ్యూహ పద్ధతిని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ అధ్యయనంచేసి అవగాహన చేసికొన్నట్టు లేదు.

అదలా ఉండగా ఇటు దక్షిణ అగ్రాన ఉన్న కేరళ రాజకీయంగా ఎప్పుడూ కల్లోలితంగానే ఉంటున్నది. ఆ రాష్ట్రపు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చాలా యుక్తియుక్తంగా వ్యవహరిస్తూ; ప్రచ్ఛన్నమైన విద్రోహశక్తి నిశ్శాయామాత్రంగా అయినా వ్యక్తం కానియలేదు. బహుశా ఆయన అదనుకై వేచి ఉండవచ్చు. అయితే అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఏ. సుందరయ్య అక్కడికి వెళ్ళి మిశ్రమ మంత్రివర్గపు పేకమేడను కూలదోసే యత్నాలు ఆరంభించారు. దీనినే మరో విధంగా చెప్పాలంటే మరోరాష్ట్రపు ప్రభుత్వంలోనికి ప్రచ్ఛన్న విద్రోహశక్తిని ప్రవేశపెట్టడం జరుగుతున్నదని పేర్కొనవలసి వస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ఈ పరిణామాలను జాగ్రతగా గమనిస్తూ వారు మితిమీరేవరకు వేచిచూస్తున్నారనేది నిస్సంశయం. అది హర్షదాయకం కాని వారికి ఆవిధంగా అంతులేకుండా వ్యవధి ఇవ్వటం రాజనీతిజ్ఞత అనిపించుకోదు. కార్యాచరణలేని కమ్యూనిజం అనేదిలేదు. అందుచేత అప్రమత్తత ఆవశ్యకం. ఈ క్లిష్ట పరిస్థితినుండి బయటపడాలంటే, పరిస్థితులను వాస్తవికంగా అర్థంచేసుకొని ఎదుర్కోవటం అవసరం.

గుజరాత్ విశ్వవిద్యాలయానికి రాష్ట్రప్రభుత్వానికి మధ్య వివాదం

విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్య ప్రతిపత్తి అనేది అనిర్వచనీయాధికారాలతోగూడిన విషయమేమీకాదు. ప్రభుత్వాలుడబ్బుయిస్తున్నంతకాలం యేదొకొండి తప్పదు. ఆడబ్బు అమెరికావారిచ్చినా, భారత ప్రభుత్వం యిచ్చినా ఒకటే. మన విశ్వవిద్యాలయాలకు చాలవరకు ప్రభుత్వమే గ్రాంట్లు యిస్తున్నది. కనుక విద్యా విషయాలలోనూ కంట్రోలు చేయగలుగుతున్నది. ఉస్మానియా, కేరళ, కలకత్తా విశ్వవిద్యాలయాలు యీ విషయంలో ప్రభుత్వ ఒలాన్ని చవిచూచాయి. నేడు గుజరాత్ విశ్వవిద్యాలయం వంతు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికీ, విశ్వవిద్యాలయానికీ ఒకానొక కళాశాల అనుబంధం దగ్గర వచ్చిన పేచీ స్వతంత్ర ప్రతిపత్తివరకూ సాగింది. గుజరాత్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్‌గా వుంటున్న సుప్రసిద్ధ కవి, పండితుడు శ్రీ ఉమాశంకర్ జోషీకి మద్దతుగా రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలు, విద్యాక్షేత్రాలు, పత్రికలు అండగా నిలబడ్డారు. అసలు విషయానికి వద్దాం.

జరిగిన విషయమిది: అహమ్మదాబాద్‌లో ప్రభుదాస్ భక్కర్ కళాశాలలో జరుగుతున్న భోగాల విషయమై ఒక సంఘాన్ని వేస్తే, కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. అవేమంటే: ఉపాధ్యాయులకు జీతాలివ్వకపోవటం; ప్రావిడెంట్ ఫండ్ ఎగవేయటం; గ్రంథాలయంలో పైన్సుగ్రంథాలే లేకపోవటం; పరిశోధనాలయంలో, పరిపాలనలో, బోధనలో తగినంత మందిని నియమించక పోవటం; ఆటలపేరుతో విపరీతంగా డబ్బువసూలుచేస్తున్నా ఆడుకొనేసౌకర్యాలు లేకుండటం యివన్నీ ఒక కాపతు. మరికొన్ని: ఒకేవ్యక్తి విద్యార్థిగా వుంటూనే, గ్రంథాలయంలో ఉద్యోగం చేస్తున్నట్లు జీతం పుచ్చుకుంటుంటే, ఆమెను ఆ పాడే నిమిత్తం ప్రిన్సిపాల్ కు మారుడు సహాయం చేస్తుండటం, అలాగే ఒకవ్యక్తి రెండు డిపార్ట్‌మెంట్ లో పనిచేస్తున్నట్లుండటం; తప్పుడు పైపు-పేపిలీతో పనిచేస్తున్నట్లు చూపప్రయత్నం. వీటన్నింటికీ తలదన్నేది కళాశాల ప్రిన్సిపాల్‌గానే అవూళ్ళో వుండకుండా, కళాశాలను నడపించటం!

ఇన్ని రంగాలలోయిలాంటి తీవ్రాంచన కళాశాలకు అఫిలియేషన్ రద్దుచేయాలని, సెనేట్ రాష్ట్ర ప్రభుత్వానికిసిఫారసు చేసింది. అన్ని చోట్ల సెనేట్ వలె యిక్కడ కూడ. సెనేట్ ప్రాతినిధ్యం విశ్వవిద్యాలయాలకు దూరంగా, కనీసం గజెట్‌లో వైనా ప్రచురించకుండా, కళాశాలకు అనుబంధం యిస్తున్నట్లు పత్రికాముఖంగా ప్రకటించారు. నియంతృత్వపోకడలకు,స్వాతంత్ర్య ప్రతిపత్తికి పాడికి యిది రాచబాట.

అఫిలియేషన్ వంటి విషయాలలో విశ్వవిద్యాలయం కొంచెం పుదారంగా ప్రవర్తిస్తే అదుపులో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని వినియోగించటం కద్దు. అలాంటిదే యిక్కడ తిరకాసు వ్యవహారంఅయింది. అకడమిక్ కౌన్సిల్, సిండికేట్ అనుకూలంగా చెప్పినా సెనేట్ వారు సరిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం అంటె యేమిటో చవిచూపింది.

ఇక్కడొకవిశేషం గమనించాలి. ఈ కళాశాల కామర్స్ కోర్సులకు తగిందేకాని సైన్సు కోర్సులకు కాదని సర్వత్రా అభిప్రాయం కలిగినా, ఋజువైనా. మరో సంవత్సరంపాటు, సైన్సు కోర్సులు నడపవలానికే అనుమతి గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వం.విద్యాలంగ రాజకీయమైతే-అక్కడ విచక్షణ లోపిస్తుంది

గుజరాత్ ప్రభుత్వంపై కొన్ని సందర్భాలలో జయపదంగాపోరాడి వెగ్గిన వ్యక్తిశ్రీ ఉమాశంకర్ జోషి. నేడక్కడ వైస్-ఛాన్సలర్. ఆయనకు అమకూలంగా వున్నది. వాతావరణం కేంద్రంలోఅనుభవజ్ఞుడైన విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ ఉన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వంపై పత్తిడి తేగలరనే ఆశిద్దాం

విద్య రాష్ట్రప్రభుత్వాధికారంగా ఉండాలనే అభిప్రాయం బలపడాలంటే. తదనుగుణమైన ప్రవర్తన ఉండాలి. కేంద్ర విశ్వవిద్యాలయాలతో విద్యారంగం పోటీపడాలి. విద్యను రాజకీయాల కతీతంగా ఉంచాలి. లేకుంటే ఉమ్మడి జాబితాలో విద్యను చేర్చాలనే చాగ్లా అభిప్రాయం క్రమేణా బలపడొచ్చు. ఏ సూత్రంపైన కేంద్రం సూచనను రాష్ట్రాలుతృణీకరించాయో, అదే సూత్రాన్ని విశ్వవిద్యాలయ పరిపాలనపట్ల కూడా వర్తింపజేయాలి. ఏమైనా నేటి గుజరాత్ ప్రభుత్వం చేస్తున్నది విశ్వవిద్యాలయ స్వతంత్ర పరిధి పత్తికి భిన్నం. ఫక్తు రాజకీయాధికార వికార చేష్ట గర్హింపదగింది.

ఎన్. శూలపాణి

విస్తృతంగా, అన్ని రంగాల వ్యక్తులతో కూడి వున్నది. 7 గురు వ్యతిరేకంగా, 81 మంది అనుకూలంగా తీర్మానం చేసింది సెనేటు. అయితే చట్ట రీత్యా అఫిలియేషన్ యివ్వటం అనే అధికారం రాష్ట్రప్రభుత్వానిది. పేరుకుఅలావున్నా సర్వసాధారణంగావిశ్వవిద్యాలయాన్ని సంప్రదించటం సంప్రదాయంగా వస్తున్నది. గుజరాత్ విద్యామంత్రి అలాంటి సత్సంప్రదాయాలకు దూరంగా, కనీసం గజెట్ లో వైనా ప్రచురించకుండా, కళాశాలకు అనుబంధం యిస్తున్నట్లు పత్రికాముఖంగా ప్రకటించారు. నియంతృత్వపోకడలకు,స్వాతంత్ర్య ప్రతిపత్తికి పాడికి యిది రాచబాట.

ఇక్కడొకవిశేషం గమనించాలి. ఈ కళాశాల కామర్స్ కోర్సులకు తగిందేకాని సైన్సు కోర్సులకు కాదని సర్వత్రా అభిప్రాయం కలిగినా, ఋజువైనా. మరో సంవత్సరంపాటు, సైన్సు కోర్సులు నడపవలానికే అనుమతి గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వం.విద్యాలంగ రాజకీయమైతే-అక్కడ విచక్షణ లోపిస్తుంది

గుజరాత్ ప్రభుత్వంపై కొన్ని సందర్భాలలో జయపదంగాపోరాడి వెగ్గిన వ్యక్తిశ్రీ ఉమాశంకర్ జోషి. నేడక్కడ వైస్-ఛాన్సలర్. ఆయనకు అమకూలంగా వున్నది. వాతావరణం కేంద్రంలోఅనుభవజ్ఞుడైన విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ ఉన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వంపై పత్తిడి తేగలరనే ఆశిద్దాం

విద్య రాష్ట్రప్రభుత్వాధికారంగా ఉండాలనే అభిప్రాయం బలపడాలంటే. తదనుగుణమైన ప్రవర్తన ఉండాలి. కేంద్ర విశ్వవిద్యాలయాలతో విద్యారంగం పోటీపడాలి. విద్యను రాజకీయాల కతీతంగా ఉంచాలి. లేకుంటే ఉమ్మడి జాబితాలో విద్యను చేర్చాలనే చాగ్లా అభిప్రాయం క్రమేణా బలపడొచ్చు. ఏ సూత్రంపైన కేంద్రం సూచనను రాష్ట్రాలుతృణీకరించాయో, అదే సూత్రాన్ని విశ్వవిద్యాలయ పరిపాలనపట్ల కూడా వర్తింపజేయాలి. ఏమైనా నేటి గుజరాత్ ప్రభుత్వం చేస్తున్నది విశ్వవిద్యాలయ స్వతంత్ర పరిధి పత్తికి భిన్నం. ఫక్తు రాజకీయాధికార వికార చేష్ట గర్హింపదగింది.

పొగాకు సమస్యలపరిశీలనకు ప్రత్యేక బోర్డు ఆవశ్యకత

ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 11

పొగాకు వాణిజ్య సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయడానికై కాఫీబోర్డు పద్ధతిలో టుబాకో బోర్డు పేరిట ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ సూచించారు.

విదేశీ వాణిజ్యానికి సంబంధించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ జరిగిన టుబాకోఎగుమతుల సెమినార్ ను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తూ పొగాకు వ్యవహారాలు ఏజెన్సీల ద్వారా కొనసాగుతున్నాయనీ, వీటి మధ్య సమన్వయ దృష్టి లోపించిందనీ,ఈ కారణాన పొగాకు పరిశ్రమకుకూడ కాఫీ బోర్డు స్థాయిలో పొగాకు బోర్డుపేరిట ఒక ప్రత్యేక సంస్థాన్ని నెలకొల్పవలసిన అవసరం ఎంతైన ఉన్నదన్నారు. ఏజెన్సీలు చేస్తున్న కృషిని ప్రస్తావించారాయన, పొగాకు బోర్డు ఏర్పాటైతే ఏజెన్సీలద్వారా జరుగుచున్న కృషి ఏకోన్ముఖంగా కొనసాగడానికి పొగాకు ఉత్పత్తిదార్ల సమస్యల పరిష్కారానికి పీఠేర్పడడం జరుగుతుందన్నారాయన. పొగాకు పండించే రైతులను ఇంతవరకు ఉపేక్షించడమైనదనీ అన్నారు. పొగాకు ఉత్పత్తి వాణాకాలంలాంటి జూదపు వ్యాపారంపలె తయారైనదనీ అయితే ఈ వ్యాపారంలో పొగాకు ఉత్పత్తిదారునికి ఎలాంటి లాభం చేకూరడం లేదనీ ఆయన అన్నారు.

పొగాకు వాణిజ్య అభివృద్ధి మండలి ప్రతి సంవత్సరం మార్కెటు పరిస్థితులను పరిశీలించి పొగాకు పంట పండించే విషయంలో రైతులకు తగు సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పొగాకు పరిశ్రమ నుండి ఎక్సైజ్ సుంకం తదితర పన్నుల క్రింద పెద్ద మొత్తాలను వసూలు చేసిందనీ కేంద్రం పొగాకు వ్యాపారులకుగాని ఉత్పత్తిదార్లకు కాని ఏలాంటి సౌకర్యాలు కల్పించలేదనీ, అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే పొగాకు వంటకు విదేశాలలో మార్కెట్టు సౌకర్యాలు కల్పించడానికి పొగాకు పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలన్నారు,ఈ సందర్భంలో విదేశాలకు రాయబార వర్గాలను కూడ సంపాలనీ, ఆయన చెప్పారు.

ప్రణాళిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ పొగాకు ఎగుమతుల మళిడలి కార్యస్థానాన్ని రాష్ట్రానికి తరలించాలన్నారు.

విదేశీ వాణిజ్యశిక్షణకు సంబంధించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ వి. విఠల్ రావు ప్రతినిధులు, అతిథులకు స్వాగతం చెప్పి సెమినార్ లక్ష్యాలు, ఆశయాలను వివరించారు. పొగాకు ఎగుమతుల అభివృద్ధి మండలి అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఎస్. వల్లేశ్ పొగాకు ఎగుమతుల విషయంలో ఎదురు అవుతున్న సమస్యలు ఇబ్బందులను ప్రస్తావించివాటి పరిష్కారానికి సెమినార్ సభ్యులు తగు సూచనలు చేస్తారని ఆశిస్తున్నానన్నారు. శ్రీ వై. కె. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణ చేసారు సెమినార్‌కు హాజరైన వారిలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు ఎగుమతి సంస్థల సభ్యులు సిగరెట్ల ఉత్పత్తిదార్లు, తదితరులు కలరు.

అనుమానాస్పద పరిస్థితులలో యువకుని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విశాఖపట్నం జూలై 11

కంట్లపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య అను 16 ఏళ్ళ యువకుని మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఇక్కడ సివిల్ హాస్పిటల్‌కు తీసుకొని వచ్చారు.

ఈ యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానిస్తున్నారు.

నెల్లూరులో 65 వేల రూపాయల దొంగనోట్లు జప్తు: నలుగురి అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

నెల్లూరు, జూలై 11

స్థానిక పోలీసులు నిన్న ఒక ప్రింటింగ్ ప్రెస్‌పై దాడి జరిపి ఐదు రూపాయల దొంగ కరెన్సీ నోట్లు అచ్చువేస్తున్నారన్న ఆరోపణపై అరెస్టు చేశారు. పోలీసులు 65 వేల రూపాయలు విలువ చేయు 18 వేల దొంగ కరెన్సీ నోట్లను ప్రింటింగ్ మిషన్‌ను. రంగుల బ్లాక్‌ను ఉపయోగించని కాగితాన్ని వశపరచుకొన్నారు.

దొంగనోట్లు తయారు చేయుబృందం నోట్లు తయారుచేయడంలో నిపుణులైన ఒకనిని మద్రాసునుండి పిలిపించినట్టు తెలుస్తున్నది. నోట్లు తయారుచేయువ్యక్తి పరారీలోఉన్నాడు. దొంగనోట్ల ముద్రణకు సంబంధించిన సమాచారం అందగానే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. కంబయ్య వలపన్ని పై నలుగురిని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

కోర్కెల సాధనకై రేపల్లె చేనేత పారిశ్రామికుల సత్యాగ్రహోద్యమం

రేపల్లె, జూలై 11

చేనేత పారిశ్రామికుల కోర్కెలు తీర్చేవరకూ సత్యాగ్రహోద్యమం కొనసాగుతుందని రేపల్లె బహిరంగ సభలో పలువురు నాయకులు ప్రకటించారు.

కోర్కెల సాధనకై గత నెల 29వ తేదీనుండి చేనేతపారిశ్రామికులుఇక్కడ సత్యాగ్రహం చేస్తున్నారు.

ఆ ఉద్యమం గురించి ప్రజలకు వివరించే నిమిత్తం ఈనెల 7వ తేదీన బహిరంగ సభను ఏర్పాటు చేసారు.

వృత్తి కోల్పోయిన చేనేత పారిశ్రామికులు వలస వెళ్ళిపోతున్నారని నిల్వ ఉన్న వస్త్రాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ, రిసీటు బిల్లు రూపేణ 75 లక్షల రూపాయలను వెంటనే అందజేయాలనీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

మూడుసంవత్సరాలుగా చేసిన రూపాయలు ఇంతవరకూ ఇవ్వలేదు. ఇప్పుడు 14 లక్షల రూపాయలు ఇస్తామంటే ఎలా నమ్మడమని ఆంధ్రచేనేతసంఘాధ్యక్షుడు శ్రీ జగన్నాథరావు. ఉపాధ్యక్షుడు శాసన సభ్యులు ప్రసంగిస్తూ అన్నారు. ఇటువంటి పరిస్థితిలో సత్యాగ్రహం కొనసాగించడం తప్ప మరో మార్గంలేదని వారుప్రకటించారు.

ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోతే ఇంకా ఎక్కువ వస్త్రాన్ని అయినాసరే చేనేత పరిశ్రమలకు రక్షణకల్పించాలని మున్సిపల్ చైర్మన్ శ్రీ సేతి వెంకట రమణ అన్నారు.

వృత్తులు కోల్పోయిందుకారణ కల్పించవని అర్థిస్తున్న చేనేత పారిశ్రామికులను వందలాది మందిని ప్రభుత్వం అరెస్టు చేస్తున్నదనీ, తిండి పెట్టకుండా ఉంచే ఈ విధానాన్ని సహించరాదనీ అఖిల భారత రజక సేవా సంఘాధ్యక్షుడు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు అన్నారు. చేనేత వారికి నేడు ఏర్పడిన విషమ పరిస్థితి త్వరలో మిగతా రంగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి ఈ ఉద్యమాన్ని చేద ప్రజానీకం యావత్తూ బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

[illegible] శ్రీ [illegible] కొటయ్య, పదితర నాయకులుమాట్లాడారు. అనంతరం [illegible] పని శ్రీ [illegible] కోటయ్య [illegible] చారు.

ఈ ఉద్యమ సందర్భంలో ఇంతవరకూ 169 మంది అరెస్టయ్యారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చిట్టాపేట వెంకటస్వామి సభకు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ చెన్నయ్య పద్మనాభపాలుచేత [illegible] రావు ప్రసంగించారు. సత్యాగ్రహోద్యమం నాయకులు శ్రీ జి. బలవంతరావు వందనసమర్పణ చేసారు.

పాము కాటువల్ల ఇద్దరు యువకుల మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాదు, జూలై 10

మోలాలీ రోడ్డు సమీప లోని మస్జిద్ బాయ్ గుడిసెల కాలనీలో నివసిస్తున్న వివాహితులైన ఇద్దరు యువకులు పాయిలు, దాసు ఈ నెల 8వ తేదీ పాము కాటువల్ల మృతి చెందారు. వీరిద్దరు ఇరుగు పొరుగు ఇళ్ళలో ఉండేవారు వారినిప మంత్రగాడైనా నా ప్రతిభంచలేదేమోనన్న ఆశతో 48 గంటల వరకు అత్యక్రియలు జరుపలేదు. పాము కరచి మీదట 24 గంటలు గడిస్తే విషం తొలగించడం సాధ్యంకాదని పాము వైద్యులు మంత్రవాదులు తేలిపారు. చివరకు శవాలను లాలాగూడా స్మశాన వాటికలో ప్రత్యక్షప్రక్రియనే జనసంచారం చేసారు అంతకుముందు జరిగిన ఊరేగింపులో 2 పేల మందికి పైగా పాలొన్నారు.

ప్రొద్దుటూరులో జనసంఘ సమావేశం

(ప్రొద్దుటూరు, జూలై 10

రాజ్యవిస్తరణ కాండతో కమ్యూనిస్ట్ చైనా ప్రవర్తించడములోగల ప్రమాదాన్నిమనము వెంటనేగుర్తించాలి ఇటీవల పెకింగ్‌లో మన రాయబారులకు జరిగిన ఘోరఅవమానము,ఢిల్లీలో మన పోలీసులను చైనారాయబార కార్యాలయంవారు కొట్టడము మన జాతి ప్రతిష్ఠలకు తీరచిమచ్చ. చైనాతో దౌత్యసంబంధాలను వెంటనే రద్దు చేసుకోవాలి. మన పొరుగుమిత్రరాజ్యాలు, ఆగ్నేయాశియా రాజ్యాలుకలిసి పటిష్టమైన సమాఖ్యగా తయారుకావాలి. అనీ రాయలసీమ జనసంఘ కార్యదర్శి శ్రీ డి.యస్. వి. రెడ్డి ఇటీవల ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కడపజిల్లాలో జనసంఘ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు వారి కక్కడికి విచ్చేసిన సందర్భములో ఏర్పాటయిన పురప్రముఖుల సమావేశంలో వారు జనసంఘ కార్యక్రమాన్ని వివరించారు.

కడపజిల్లాలో జనసంఘ సభ్యత్వసేకరణను విరివిగా సాగించి త్వరలో నే జిల్లాస్థాయిలో కార్యనమితిని ఏర్పాటు చేయడానికి పూర్తి సహకారాలు అవసరమని సమావేశాంతములో శ్రీ రెడ్డి పురప్రముఖులను అభ్యర్థించారు.

ధర్మపురిలో శారదా మహిళామండలి వార్షికోత్సవం

ధర్మపురి, జూలై 10

శారదా మహిళామండలి వార్షికోత్సవం ఇటీవలజరిగినది. ఈ సందర్భంలో జరిగిన సభకు జగిత్యాల పంచాయితీ సమితి సభ్యురాలు శ్రీమతి మళిలాదేవి అధ్యక్షత వహించారు. శ్రీ భావన్‌రావు జగిత్యాలసమితి అధ్యక్షులు శ్రీ యస్. రాజేశ్వరరావు,వి.యల్.యస్.శాస్త్రి, శ్రీ ఆర్. విశ్వనాథశాస్త్రి ఉపన్యసించారు.కార్యదర్శి శ్రీమతి రాధికాదేవి మండలి నివేదికను చదివి వినిపించారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమము జరిగినది. ఈ సందర్భంలో నిర్వహింపబడిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి సుశీలాదేవి బహుమతి ప్రదానంచేశారు. సాంస్కృతిక కార్యక్రమములో పాల్గొనిన బాలికలకు శ్రీ వి.యల్.యస్.శాస్త్రి బహుమతి ప్రదానంచేశారు కార్యదర్శి కృతజ్ఞతలతో సభముగిసినది.

ప్రజానీకం

దేశంలో అణ్వస్త్రాలు ఉత్పత్తి చేయాలి

ఆర్యా,

కమ్యూనిస్టు చైనా పరీక్షలో అణు బాంబులు పేలటం జరిపి చివరకు హైడ్రోజన్ బాంబును పరీక్షచేసి అమెరికా అణుశక్తి శాస్త్రజ్ఞుల అంచనాలను పూర్తిగా తారుమారు చేసింది. 1970 సంవత్సరంకంటె ముందుగా చైనా ఉపజని బాంబును పరీక్ష చేయలేదు అని అమెరికా అస్త్రాలు ప్రకటించినది. రోజు రోజుకు చైనా దుస్కృత్యాలు పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ రాజకీయ రంగంలో చైనా తన ఆధిక్యత పెంచుకొనడంలో విఫల మయినది. అందుకే ఇలా వైరాగ్యత్తి కనీస దౌత్య మర్యాదలనుగూడ పాటించని నీచస్థితికి దిగజారి పోయినది. మన దేశముపై దాడి చేయదలచుకొని, ముందు చర్యలుగా, మన పై కత్తి కట్టి మన దౌత్య ప్రతినిధులను అమానుషంగా హింసించింది.

అమెరికా, రష్యాలు మాత్రమే అగ్ర రాజ్యాలుగా పేరొందాయి. తాను వాటితో సమానంగా అగ్రరాజ్యంగా రూపొందాలని చైనా ఉవ్విళ్ళూరి శాంతియుత అణ్వాయుధోత్పత్తి కృషి చేస్తోంది. ఒకవైపు హింసాత్మక దోరణులను ప్రోత్సహిస్తూ అణ్వస్త్రాలు నిర్మిస్తూ శాంతి కొరకు వాటిని ఉపయోగిస్తామని చైనాకల్లబొల్లి కబుర్లు చెబుతున్నది.

మాస్కోలో జరిగిన అంతర్జాతీయ నిరాయుధీకరణ ఒప్పందంపై సంతకాలు చేయడానికూడా చైనా నిరాకరించింది. శాంతికోరే దేశమైతే చైనా ఆపత్తముపై సంతకముచేసేదే చైనా చేతిలోనున్న అణ్వస్త్రాలు విచ్చివాని చేతుల్లో నున్న రాళ్ళవంటివి. చైనాకు విచక్షణా జ్ఞానం శూన్యం.అంతర్జాతీయ సహకారం, ప్రపంచ శాంతి దానికవసరములేదు. చైనా యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నది.

మనకు అమెరికా, రష్యా దేశాలు సంయుక్తంగా అణ్వస్త్ర రక్షణ హామీని ఇవ్వడానికి వెనుకాడుతున్నాయి.

మరి మనం ఇలాంటప్పుడు అణ్వస్త్రాలు నిర్మించాల్సిన అవసరం లేదా? మన స్వాతంత్

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్

హిమాయత్‌నగర్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ ఎదుట)
హైద్రాబాద్-29

ఉద్యోగులు నిరుద్యోగులు షిఫ్ట్ ప్రకారము పనిచేసే అభ్యర్థులకు నిత్యం వగలు సాయంత్రం తరగతులు మెట్రిక్, హెచ్.ఎస్.సి. పి.యు.సి. బి.ఎస్.సి. తరగతులలో బాలబాలికలకు ప్రవేశాలుగలవు.

1. ఎ.ఎమ్.ఐ.ఇ (ఇండియా) ఎరోనాటికల్ ఇంజనీరింగ్ (1) రేడియో అండ్ ఎలెక్ట్రానిక్ (యు.కె.) స్టూడెంట్ షిప్ కన్వర్షన్ ఎ.అండ్ బి. సివిల్.ఎలక్ట్రికల్, మెకానికల్) కెమికల్ అండ్ టెలికమ్యూనికేషన్ (అన్ని బి.ఇ. ఇంజనీరింగ్ డిగ్రీకి సమానంగా గుర్తించబడినవి.)

2. ఎల్.సి.ఇ., ఎల్.ఎమ్.ఇ., ఎల్.ఇ.ఇ. (ఆ.ప్ర.) (బయటి అభ్యర్థులకు మొదటి తుదిసంవత్సరం)

3. రేడియో ఆఫీసర్ కోర్సు (భారత ప్రభుత్వ పరీక్ష) ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ (ఆ.ప్ర.) టిటిఅండ్ గిల్డ్‌లండన్ గుర్తింపు ఎలక్ట్రికల్ డిప్లమా డ్రాఫ్ట్స్‌మన్ సివిల్ అండ్ మెకానికల్ ఆం.ప్ర. టెక్నికల్ పరీక్షలు సివిల్ ఎలక్ట్రికల్ మెకానికల్ కోర్సులు.

పొకర్యాలుగలవు; వర్క్‌షాప్ ఎ.ఎమ్.ఐ.ఇ (ఆం.ప్ర) పి.డబ్లు.డి లో ప్రయోగాత్మక శిక్షణ (1) కొత్త అభ్యర్థులు మరియు ఆం.ప్ర ప్లయింగ్ క్లబ్, బయటిఅభ్యర్థులకు హాస్టల్ హాస్టల్ బోధనలుకూడా గలవు. పూర్తి వగలు/సాయంత్రం తరగతులకు రోజులు అనుభవజ్ఞులైన వారితో లేబొరేటరీ వసతులతో ఈ సంస్థనెట్ స్టూడెంట్ షిప్ నిర్వహించబడింది. అభ్యర్థులు షిఫ్ట్ అభ్యర్థులు షిఫ్ట్ ప్రకారం చేయవచ్చును. రు. 1-20 పంపవలెను.

ఆర్. కె. బి. నరసింహం.
బి. ఎస్. సి. బి. ఇ. ఎమ్. ఐ. ఇ. (1)
ప్రిన్సిపాల్.

EMBY/NIE/1

మీ దంతములు
తెల్లగాను
మరియు
చిగుళ్ళు ఆరోగ్యవంతముగాను
వుండుటకు
బైద్యనాథ్

ఎరుపురంగు
పండ్లపొడినే
వాడండి
శ్రీ

బైద్యనాథ్ ఆయుర్వేదిక్ భవన్ ప్రైవేట్ లి.
నాగపూర్.

ఉచిత
బహూకృతి



కోకోమాల్టీన్ డబ్బా కొన్నవారికి ఒక ప్యాకెట్ మోహన్స్ న్యూ లైఫ్ కార్న్ ఫ్లేక్స్ ఉచితంగా ఇవ్వబడుతుంది.

కోకో మాల్టీన్

పుష్టిని చేకూర్చే బలవర్ధక ఆహార పానీయం

పూర్తి మీగడ పాలు, కోకో, మేలిరకం దాల్చిన చిండి, గ్లూకోజ్‌లతో ఆమూల్యమైన విటమిన్‌లుకూడా చేర్చబడినవి. ప్రోటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, మినరల్ సాల్ట్‌లు కలిసి, కండరాలకు, ఎముకలకు పుష్టిని చేకూర్చి, శక్తిని కలిగించడానికి అవసరమైనవన్నీ కోకో మాల్టీన్‌లో కలవు. పిల్లలకు, పెద్దలకు కూడా ఆరోగ్యంగా వున్నప్పుడు, అనారోగ్య స్థితిలోను కూడా పుష్టిని కలిగించడంలో సాటిలేనిది. అందివేయబడిన నరాలకు కోకో మాల్టీన్ పత్యేక చేకూర్చగలదు—పరుకొనబోయేముందు సేవిస్తే చక్కగా నిద్రవట్టుతుంది. వేడివేడి, పానీయంగానైనా, శీతల పానీయంగానైనా రుచికరమైనది.

కోకో మాల్టీన్ లేబొరేటరీ
(ప్రొప్రయిటర్లు: బ్రిడ్ లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్ 46, పూసా రోడ్, న్యూఢిల్లీ-5

TL-NP-44

మోహనమతి సికింద్రాబాద్, హైద్రాబాద్‌లో స్టాకుఆయిపోయేవరకుఉంటుంది

మద్యనిషేధ శాఖ సిబ్బందిపై ప్రతిపక్ష సభ్యుల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 11

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధశాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నదని శాసన సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నంలో ఎక్సైజ్ మంత్రి శ్రీ వి. సత్యనారాయణ నేడు స్పీకర్ శ్రీ బుచ్చిరెడ్డి, కొందరు ప్రతిపక్ష సభ్యులు మద్యనిషేధశాఖపై చేసిన తీవ్ర విమర్శనలను అంగీకరించక తప్పలేదు.

మద్యనిషేధశాఖ పద్దులపై చర్చకు సమాధానంచెబుతూ శ్రీ సత్యనారాయణ ఆ శాఖసిబ్బంది విధులను బాధ్యతలను వివరించారు. వారి విధులు, బాధ్యతలలో "మామూళ్ళు వసూలు చేయడం"కూడా ఒకటని శ్రీ కె. గోవిందరావు (అ-క) అన్నారు.

దానినిగూర్చి ఇప్పుడు ప్రస్తావన ఎందుకు అది అందరికీ తెలిసినదేనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మారువేషంలో, ప్రజలు తనమగుర్తుపట్టని విధంగా ఆంధ్ర జిల్లాలలో పర్యటించవలసినదిగా ప్రతిపక్షాల సూచనను ఆమోదించినప్పుడు, తగిన పోలీసు బలగంతోనవో వెళ్ళవలసినదిగా స్పీకర్ మంత్రికి సలహా ఇచ్చారు.

నీరా అమ్మకాన్ని గీత పారిశ్రామిక సహకార సంఘాలకే అప్పగించగలమని మంత్రి చెప్పారు.

మద్యనిషేధ ప్రచారానికి సాంఘిక సంస్థలు చేస్తున్న కృషినికూడా ఆయన వివరించారు.

ఇంకా వసూలు కావలసిన బాకీలు 3 కోట్ల రూపాయలవరకు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ బాకీల వ్యవహారంలో పెక్కు కేసులు కోర్టు దావాలలో ఉన్నాయని ఆయన చెప్పారు.

మంత్రి సమాధానం అనంతరం రెవిన్యూ, ఎక్సైజ్ పద్దులను సభ ఆమోదించినది. ప్రతిపక్షాల కోత తీర్మానాలు వీగిపోయాయి.

దామోదరలోయ కార్పొరేషన్‌కు నూతన అధ్యక్షుడు

న్యూఢిల్లీ, జూలై 11

దామోదర్ లోయ అభివృద్ధి వ్యవహారాల సంస్థ నూతన అధ్యక్షుడుగా శ్రీ ఎస్. ఇ. ఎస్. రాఘవచారి నియమితులయ్యారు. ఆయన ఈనెల 12వ తేదీన కలకత్తాలో నూతన బాధ్యతలు స్వీకరిస్తారు.

పొరుగు దేశాలపట్ల చైనా విచ్ఛిన్నకర కార్యకలాపాలు

మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం విమర్శ

న్యూఢిల్లీ, జూలై 11 (పి.టి.ఐ)

చైనాపట్ల తాము, పలు విదేశాల కమ్యూనిస్టుపార్టీలూ గైకొన్న వైఖరి సరియైనదని మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం అభిప్రాయపడింది.

కేంద్ర కార్యవర్గ సమావేశాలు ఇక్కడ జరుగుతున్నాయి.

దుస్సాహసిక, జాతీయదురహంకార విధానాలను అనుసరించడంవల్ల అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికీ, ప్రపంచంలోని అభివృద్ధి కాముకులైన ప్రజలకూ చైనా నానాటికీ దూరమవుతున్నదని కార్యవర్గం అభిప్రాయపడింది.

బర్మా, నేపాల్, భారత దేశాలతో సహా పొరుగు రాజ్యాలపట్ల విచ్ఛిన్నకర విధానాలను చైనా కమ్యూనిస్టు పార్టీ అనుసరించడంపై కార్యవర్గం తీవ్రమైన అసమ్మతి ప్రకటించింది. చివరకు ఎలా గైనా చైనాక మ్యూనిస్టు పార్టీలోని వివేచనా పరులు ప్రాబల్యం సంపాదించగలరని కార్యవర్గం ఆశాభావం ప్రకటించింది.

నక్సల్‌బారీ పరిస్థితిని చక్కదిద్దడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గైకొన్న చర్యలను కార్యవర్గం పరిశీలించింది. త్వరలోనే అక్కడి శాంతియుత పరిస్థితుల పునరుద్ధరణ జరగగలదని ఆశాభావం ప్రకటించింది. పెకింగ్ రేడియో ఇటీవల జరిపిన ప్రసారాలతీరు మనదేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకునేదిగానే ఉన్నట్లు కార్యవర్గం విమర్శించినది. ఆ విధమైన ప్రసారాలు చేయడం "అభివృద్ధి నిరోధకశక్తుల"కు మద్దతునివ్వడమేనని కూడా కార్యవర్గం విమర్శించినది.

పశ్చిమాసియా సమస్యతోసహా అంతర్జాతీయ పరిణామాలను కూడా కేంద్ర కార్యవర్గం పరిశీలించింది.

కాంగ్రెసేతర ప్రభుత్వాల కార్యకలాపాలను ముఖ్యంగా తమ పార్టీ కూడా పాల్గొన్న ప్రభుత్వాల కార్యక్రమాలను కూడా కార్యవర్గం సమీక్షించింది. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తప్ప మిగతా రాష్ట్రాలలోని దాదాపు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వాల కార్యక్రమాలు సక్రమంగానే ఉన్నట్లు కార్యవర్గం అభిప్రాయ పడింది.

ఆ ప్రభుత్వాలన్నీ ఆహార, ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటిని సాకుగా తీసుకుని ఆ ప్రభుత్వాలపై కేంద్రం ఒత్తిడి తేవాలని యత్నిస్తున్నదని కూడా కార్యవర్గం అభిప్రాయపడింది.

ఇరిగేషన్ పథకాల అమలుకుగాను ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఇతోధికంగా కేంద్ర ప్రభుత్వం నిధులు లభించేలా కేంద్ర ప్రభుత్వం చేయాలి కొరత రాష్ట్రాల కోసం మిగులు రాష్ట్రాలన్నిటిలోనూ ఆహార కార్పొరేషన్‌వారు ధాన్యాలను కొనుగోలు చేయాలని కార్యవర్గం సూచించింది.

బ్లాక్ మార్కెట్‌కూ, అక్రమ నిల్వలకూ వ్యతిరేకంగా కఠినమైన చర్యలు గైకొనాలనీ, తమపార్టీ అవిషయంలో ఒత్తిడి తెస్తూనే ఉంటుందనీ కార్యవర్గం తెలిపింది.

అక్రమనిల్వల స్వాధీనానికి బెంగాల్, బీహార్, కేరళ రాష్ట్రాలలో ఇప్పటికే చర్యలు గైకొన్నారని ఒక విలేకరి ప్రశ్నకు కార్యవర్గ ప్రతినిధి సమాధానమిచ్చారు.

లాభదాయకం కాని ఖాతాలకు పన్ను రాయితీ కల్పించడం, రాజకీయ కార్యకర్తలపై కేసులను ఉపసంహరించుకోవడం, ప్రభుత్వోద్యోగుల కోర్కెలను అంగీకరించడం మొదలైన విషయాలలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి సరియైన వైఖరి తీసుకోనడం లేదని ఆ ప్రతినిధి విమర్శించారు.

మార్క్సిస్టుపార్టీ నుండి ఇటీవలతీవ్రవాదులను బహిష్కరించడంవంటి తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఉభయ కమ్యూనిస్టు వర్గాల సంబంధాల సంగతి కూడా కార్యవర్గం పరిశీలించింది.

ప్రజాస్వామికోద్యమాలను పటిష్టం చేయడంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలూ సంఘటితంగా కృషి చేయవచ్చని కార్యవర్గం అభిప్రాయపడింది.

రిట్రెంచ్‌మెంట్ అమలులో షెడ్యూలుకులాలు, తెగలకు చెందినవారికి సదుపాయం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 11

షెడ్యూలుకులాలు, షెడ్యూలు తెగలవారికి కేటాయించిన శాతంకన్నా తక్కువ ఉద్యోగులుగల ప్రభుత్వ శాఖలలో, ఇతర శాఖాపరిక ఉద్యోగులందరినీ డిశ్చార్జిచేసిన అనంతరమే షెడ్యూలుకులాలు, తగల శాఖాపరిక ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

(శ్రీయుతులు టి. నాగేశ్వరరావు, కె. వి. రమణయ్య, ఇ. వాడపల్లి కలసి అడిగిన స్వల్పకాల ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి యీ విషయం చెప్పారు.

ప్రభుత్వోద్యోగ శాఖలలో 77 మంది ఉద్యోగులను తగ్గించడం జరిగినదని, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు (శ్రీ ఆర్. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విశాఖపట్టణం జిల్లాలో ఆసుపత్రి లో కాఫీ లో తెల్లం వాడకాన్ని అనుమతిస్తూ ప్రభుత్వం లో ఉద్యోగులు ఇలా చేయగలమని ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ నరసింహారావు ఇంకా శ్రీ టి. వి. ఎస్. చలపతిరావుకు చెప్పారు.

రెడిమేడ్ దుస్తులలోని తిరుపతి కాటన్ మిల్స్‌లో కార్మికులకు పనిచేసే, మే. జూన్ నెలల జీతాలు చెల్లించని లేదని కార్మికశాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు. పేదవాడు చెప్పినవు సర్వంగా ఉంటే సరిగా పరిశ్రమలు దాటాలు నేయడమేనని ఇంకా పలువురు అడిగారు. శ్రీ ఈశ్వర రెడ్డి ముఖ్యమంత్రి చెప్పారు.

పోలీసు సబ్సిడీ లేవీన్ నిషేధ చట్టం కింద ఎవరినీ అరెస్టు చేయలేదని శ్రీ. సి. ఎల్. నరసింహారావుకు ముఖ్యమంత్రి చెప్పారు.

గుంటూరు-విజయవాడ రోడ్డుపై కలపను తరలించి, గుంటూరు పోలీసు అధికారులు [illegible] చేసిన [illegible] గురించి [illegible] యదార్థం కానిది శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. "విశాలాంధ్ర"లో యీ మేరకు వచ్చిన వార్త విషయం ప్రభుత్వానికి తెలుసునని శ్రీ పురుషోత్తమరావుకు ఆయన చెప్పారు.

ఈ వార్త యదార్థం కాని పక్షంలో గుంటూరు పోలీసు అధికారులు దానిని ఎందుకు ఖండించ లేదని శ్రీ టి. నాగిరెడ్డి అడిగగా, ఆవిషయంపరిశీలించగలనని ముఖ్యమంత్రి అన్నారు.

జె.సి. కాలువ పొలాలకు సత్వరం నీటి సరఫరాకు చర్యలు

మంత్రి విజయ భాస్కర్ రెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 11

నీటి సరఫరా సక్రమంగా లేని కారణంగా జె. సి. కెనాల్ ప్రాంతములలో వ్యవసాయ పనులు ప్రారంభించడంలో ఆలస్యం జరిగినదని సహకార శాఖా మంత్రి శ్రీ కె. విజయ భాస్కర్ రెడ్డి వేసిన ప్రశ్నకు శాసన సభలో చెప్పారు.

రాష్ట్రంలో కేటాయించిన కోటా 8 [illegible] (ఘటపురములో) నీటిని విడుదల చేయగలమని తుంగభద్ర బోర్డు వారు వాగ్దానం చేసారని ఈ నీటిని మిరుకులు రబీకాయలకు విడుదల చేయడంతో కాలువ దిగువ ప్రాంతాలకు కూడా నీటిసరఫరాచేయవచ్చునని మంత్రి చెప్పారు.

జూన్ నెల 10వ తేదీన [illegible] నీటి విడుదల [illegible] ఆర్డినెన్స్ శాఖ నీటి [illegible] నీటి విడుదల చేయడంతో [illegible] ఉత్తర్వులు జారీచేసారని అయన చెప్పారు.

కర్నూలు, కడప జిల్లాలలో వ్యవసాయ పనులకు నీటిని విడుదల చేయడం [illegible] నీటి సరఫరా [illegible] తెలిపారు.

శిప్పుడు! హెచ్చు ట్రేడ్ మోజీ

డన్‌లప్ హైవే టైరు

టక్కు డన్‌లప్ హైవే టైరుకే డబుల్-డెక్ ట్రెడ్‌వుంది— అంత సులభంగా అరగని ప్రత్యేక పైభాగంవల్ల హెచ్చు మైలేజీ నిస్తుంది. లోపలి ట్రెడ్ ప్రత్యేక వేడి నిరోధక శక్తివల్ల కేసింగు వేడెక్కకుండా కాపాడును. ఈ ట్రెడ్ మీకు హెచ్చు మైలేజీ నిచ్చి కేసింగ్ బాలాకాలం వస్తేలా చేస్తుంది. బాలాసార్లు రీట్రెడ్లు చేయించుకోవచ్చును. డన్‌లప్ హైవేను నేరే వాడండి!

డన్‌లప్ మీకు మార్గదర్శి!

1. ఇలా చూడండి: ప్రత్యేక వేడి నిరోధక శక్తిగల లోపలి ట్రెడ్‌వల్ల దూర ప్రయాణానికి వేడెక్కదు.

2. ఇలా చూడండి: అంత సులభంగా అరగని ప్రత్యేకమైన ట్రెడ్ పై భాగం. మామూలు కంటే హెచ్చు మైలేజీ నిస్తుంది.

ఓ ప్రత్యేకతవున్న క్రొత్తరకం డబుల్-డెక్ ట్రెడ్

DGC-39 T6

లోగడ మిమ్మల్ని మీరు
ఎప్పుడు ప్రశ్నించుకున్నారు:
"నేను కాల్చేరకం సిగరెట్టు
దాని ధరకు నిజంగా
మంచిదేనా?"

10 సిగరెట్లు 40 పైసలు
(స్థానిక పన్నులు అదనం)

నిజాయితీ అయిన జవాబు యివ్వాలంటే
మీరు యితర రకాలుకూడా వాడిచూడాలి.
వాటిని వాడి చూడండి. వాటితోబాటు
ఎంబెసీకూడా వాడండి. బాగా పరిపక్వంచేసిన,
రుచిగల పొగాకులు ఎంబెసీలో వున్నాయి.
అందుకే, ఎంబెసి సిగరెట్టు ఎంతో
చక్కని మృదువుగా వుంటుంది.
ఎప్పుడయితే మీరు ఎంబెసీవాడి చూచారో
అప్పుడే మీకు జవాబు దొరుకుతుంది.



నిజానికి, ఈ ధరలో
ఇంతకన్నా మృదువైన సిగరెట్టు
మరొకటి లేదు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వేలం ప్రకటన

అంబర్‌పేటబాగ్ గ్రామ ప్రఖ్యాతిగాంచి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన భూమిలోనున్న 18చెట్లు 15 రోజులలోపు అమ్మకం మరియు కోసి వెయ్యడానికులు హైదరాబాద్ జిల్లా అంబర్‌పేట ప్రదేశంలో దినపత్రికలో 18-7-1967 బదయం 11-00 గంటలకు వేలం వేయబడును.

1. వేలంలో ఎక్కువ పాటదారుపేర పాట కొట్టివేయబడును. అట్టి అనుమతి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌చే యివ్వబడును.
2. ఎక్కువపాటదారు రెండవసారి పాట అయినియొడనంతర్వాత వెంటనే పాట మొత్తంలో 25% శాతం మున్సిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.
3. ఎక్కువ పాటదార్లకు అనుమతి పొందిన తేదీనుండి 15 రోజులలోపు చెట్లుకోసే అనుమతి యివ్వబడును.
4. కమీషనర్‌చే పాట అనుమతించిన తర్వాత మిగతా 75% శాతం నమోదారం అందిన 8 రోజులలోపు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించాలి. తేనెయెడల పాటదారు చెల్లించిన 25% శాతం స్వాధీన పరుచుకోబడును.
5. పాటదారు పూర్తి శాతం చెల్లించిన తర్వాత గెట్టుకొట్టుటకు ఉదయం 8-00 నుండి సాయంత్రం 6-00 గంటల విషయంలో అనుమతి యివ్వబడును. రాత్రివేళలలో అనుమతి యివ్వబడదు.
6. ప్రస్తుతమున్న భవనాలకుస్వయంగా గాని లేక పరిహారిద్వారాగాని లేక ప్రతినిధులద్వారాగాని నష్టం కలిగించినవిషయంలో అందరికంటె ఎక్కువ బాడిగవారు బాధ్యులగుదురు.
7. ఉదయంపూట ఆవరణలో ప్రవేశించే ముందు సాయంత్రం కలపతీసుకవెళ్లేముందు ప్రతిరోజు స్థలంలో ఈ కార్యాలయంవారు ఉండే వాచ్‌మన్‌కు పాడివవ్వబడ్డాగాని వారి ప్రతినిధిగాని తెలియజేసి మరీవెళ్లాలి.
8. వేలంలో పాల్గొనదలచినవారు 50/- రూపాయలను స్థలంవద్దఉండే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్సు యొక్క మహఫీకు డిపాజిట్‌గా చెల్లించి ఆ చలానాను చూపించాలి. ఆతర్వాతనే వారు వేలంలో పాల్గొనడానికి అనుమతించబడుదురు.
9. ఏ కారణ చూపకుండా పాటను స్వీకరించడానికిగాని తిరస్కరించడానికి గాని లేక వేలాన్ని రద్దుచేయడానికి గాని కమీషనర్ వారికి సర్వాధికారాలున్నవి.

సిటీ ఇంజనీర్
ఎమ్. సి. హెచ్.

వాయిదాలపై ట్రాన్సిస్టర్

ఎస్కార్ట్ 3 బ్యాండ్ ఆల్ వేవర్ల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ఖరీదు రూ 255/- నెలసరి వాయిదా రూ. 25/-లపై పొందండి.

JAPAN AGENCIES (AB-77), Post Box 1194, DELHI-6.

డాక్టరు అవండి

పోస్టుద్వారా హోమియోపతి డిప్లమా ఎమ్. డి. హోమియోపతి డిప్లొమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసులకు వ్రాయండి

HIND HOMEOPATHIC COLLEGE, (ABS), Sonepat (Hariyana).

టెండర్ నోటీస్

సమీకృత పాల సరఫరా కేంద్రం
సెంట్రల్ డైరీ, లాలాపేట్
సికింద్రాబాద్-17

సికింద్రాబాద్, లాలాపేట్ లోని సెంట్రల్ డైరీ స్టోర్స్ నుండి పాలతో తయారు చేసిన కేజిన్ అమ్మకానికి సీల్డు టెండర్లు కోరుచున్నారు.

సరఫరాకు గల ప్రత్యేక నిబంధనలతో టెండర్ డాక్యుమెంట్లు 15-7-67 నుండి 26-7-67 వరకు పని రోజుల్లో M.H.U. Remittances, III O.R. Items adjustable by P.W.D పద్దు క్రింద చలాన్ ద్వారా రు. 5-10లు చెల్లించిన లాలాపేట్, ప్లాంట్ మేనేజర్ కార్యాలయంలో లభిస్తాయి.

టెండర్లు 16-8-67 సాయంత్రం 3-00 గంటల వరకు తీసుకొని అదే రోజు సాయంత్రం 3-30కు ప్లాంట్ మేనేజర్ తెరుస్తారు.

సెక్యూరిటీ డిపాజిట్ రు. 500/- (ఐదు వందల రూపాయలు) M.H.T. Deposits and advances, part II. Advances not bearing interest other Deposits, Civil Deposits — Revenue Deposits, etc. పద్దు క్రింద ప్లాంట్ మేనేజర్ పేర చెల్లించాలి.

ప్లాంట్ మేనేజర్

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకై కేంద్రానికి గట్టి సిఫారసు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 11

రాష్ట్రంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన సమస్య అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు ప్రాధాన్యం వహించినది.

ప్రభుత్వ రంగంలో ఒక రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని రాష్ట్రంలో-సాధ్యమైనంతవరకు కొత్తగూడెంలో - నెలకొల్పవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని గట్టిగా కోరామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. కొత్తగూడెంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదా అని శ్రీ పి. సుబ్బయ్య అడుగగా, ఎరువుల కర్మాగారం నెలకొల్పడానికి 40 కోట్లు వ్యయంగాగలదని అందువల్లఅడిసాధ్యం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

కాకినాడ లేక మచిలీపట్నంలో ఎరువుల కర్మాగారం ఏర్పాటు చేయాలని సంకల్పించిన "ఇంటర్ నేషనల్ ఫర్టిలైజర్స్ అండ్ ఫెర్టిలైజర్స్" సంస్థకు అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నదని ఆయన చెప్పారు. విశాఖపట్నంలో, సహకారరంగంలో ఒకఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలన్నే ప్రతిపాదన కూడాఉన్నదని ఈసందర్భంలో కొందరు నిపుణులు విశాఖపట్నాన్నుండి సూచించారని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

వైద్యరంగం ప్రభుత్వ రంగాల సంయుక్త పాలనక్రింద ఎరువుఫ్యాక్టరీలు నెలకొల్పాలని శ్రీ జి. శివయ్య సూచించగా, అది దీర్ఘకాలిక సమస్య అని ముఖ్యమంత్రి అన్నారు.

కనీస వేతనాలు

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేశామనికమిటీని వేదిక నెలాఖరులోగా సమర్పించగలదనికార్మిక మంత్రి కొండాలక్ష్మణ్ చెప్పారు. కనీస వేతనాల సలహాసంఘం యీనివేదికను పరిశీలించి తగు సూచనలు చేయగలదని ఆయన అన్నారు.

ఖమ్మం జిల్లాలోని 76 గ్రామాలలో యీ కనీసవేతనాల చట్టం అమలు పరుస్తున్నారని ఆయన శ్రీ మహమ్మద్ రజియాబాయ్‌కి చెప్పారు.

గిరిజనులకు ఇళ్ళ స్థలాలు

గిరిజనులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడానికై 2 లక్షలు మంజూరు చేయవలసినదిగా గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ కోరారని, దీనిని ప్రభుత్వం ఉదారంగా పరిశీలించగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ పి. గున్నయ్యకు సమాధానంగా చెప్పారు.

1965-67 సంవత్సరాల మధ్య కాలంలో గిరిజనులకు ఇళ్ళ స్థలాలకై భూములు సేకరించలేదని, 1965-66 సంవత్సరంలో కృష్ణాజిల్లాలో 2 వేల రూపాయలు ఖర్చుచేసారని, అది మినహా ఇళ్ళ స్థలాలకై ఇతరత్రా ఏమీ ఖర్చు చేయలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఖాదీ బోర్డు రుణాలు

ఖాదీ బోర్డు1247 మంది వ్యక్తులకు, 1227 సంస్థలకు రుణాలు ఇచ్చినదని పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి శ్రీ సి. వెంగయ్యకు చెప్పారు. నిధుల దుర్వినియోగానికి సంబంధించిన 10 కేసులు ప్రభుత్వ దృష్టికివచ్చాయి. రెండు కేసుల విషయం చార్జిషీటు దాఖలు చేసారు. మరి ఆరు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఖాదీ బోర్డు పనితీరుపై విధానాన్ని పరిశీలించడానికి నియమించి ఉపసంఘం సిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని శ్రీ గురుమూర్తి చెప్పారు.

చిత్తూరు జిల్లాలోని పాలమానేరులో పట్టు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదించిందని కూడా శ్రీ గురుమూర్తి చెప్పారు. అయితే నిధుల కొరత కారణంగా 1967-68లో యీ విధంగా అమలు సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఎలక్ట్రిసిటీ సిబ్బందికి తాత్కాలికసహాయంపై వేజ్‌బోర్డ్ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 11

విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికులకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందించే విషయమై కేంద్ర వేతన నిర్ణాయక మండలి శ్రీనగర్‌లో ఈనెల 13, 14, 15వ తేదీలలో సమావేశమై విచారణ జరుపుతుంది. దేశంలో ఉత్తర ప్రాంతాలకు చెందిన కార్మిక సంఘాలు యిజమానులు, మొదలైన వారు స్వయంగా చెప్పుకొనే విషయాలపై ఈ సమావేశాలలో విచారణ జరుగుతుంది.

రాజమండ్రిలో నైట్ కాలేజీ ఏర్పాటుకై పౌరసభ విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 11 (పి.టి.ఐ)

రాజమండ్రిలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సాయంత్రపు తరగతులు ప్రారంభించాలని పురపౌరులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గత శనివారంరోజుజరిగిన బహిరంగ సభలో పై విధంగా తీర్మానించారు. ప్రస్తుతం కాలేజీలో పెయ్యిగుర్లు ఉన్నాయనీ, అయితే ఇంతవరకు 16 వందల దరఖాస్తులు వచ్చాయనీ, ఇట్టి పరిస్థితిలో సాయం తరగతులు ప్రారంభించటము అవసరమని పురపౌరులు భావిస్తున్నారు. సాయంతరగతులు ప్రారంభించే విషయమై విద్యామంత్రికి కలుసుకునేటందుకు ఒక డెప్యుటేషన్ పంపడానికి తీర్మానించారు.

ఏప్రిల్‌లో విదేశాలకు 92 కోట్ల రూపాయల వస్తువుల ఎగుమతి

న్యూఢిల్లీ, జూలై 11

ఓడల ద్వారా రాయితేనేం, విమానాలలో రాయితేనేం. నేల మీదుగా రాయితేనేం 1967 ఏప్రిల్ నెలలో, భారతదేశం, పేర్కొని విదేశాలకు 92 కోట్ల 26 లక్షల రూపాయల విలువగల రకరకాల సరుకులను, వస్తువులనూ ఎగుమతి చేసిందనీ, 196 కోట్ల 78 లక్షల రూపాయల విలువగల సరుకులను దిగుమతి చేసుకున్నదనీ, తమకు అందిన కడపటి వార్తలను బట్టి తెలుస్తున్నదని. కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖ వారు, ఈనేల ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. సిక్కిం. భూటాన్‌లతో జరిగిన వ్యాపారం లెక్కలు వీటిలో చేరలేదు. ప్రభుత్వ శాఖను జరిగిన దిగుమతుల పూర్తి వివరాలు (అందులో మామూలుగా ఆహారధాన్యాల వివరాలు) తెలియరాలేదు అని కూడా ఈ పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

మంత్రి పర్యటన

నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కిలం సిద్ధారెడ్డి, జూలై 12వ తేదీన విజయవాడచేరుకుంటారు. ఆతర్వాతగుంటూరు వెళ్ళారు. వేటపాలెంలో కుందేరు ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేస్తారు. జూలై 13వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

సపభారత్ సంఘం ఎన్నికలు

హైదరాబాదు, జూలై 11

జమాంపురాలోని సపభారత్ సంఘం, ఎన్నికలు మొన్న ఆదివారం రోజున జరిగాయి. సంఘంకార్యవర్గసభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీ ఎమ్. అయిలయ్య, అధ్యక్షుడుగా శ్రీ సి. నరసింహ, ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎమ్. మంకయ్య కార్యదర్శిగా, శ్రీ డి. జగన్నాథం ఉప కార్యదర్శిగా శ్రీ డి. బాలరామ కోశాధికారిగా శ్రీ జి. కాలరాజు ముఖ్య సలహాదారుగా ఎన్నికైనారు.

తిరుపతిలో భూముల స్వాధీనం ఉత్తర్వుపై 5 రిట్ పిటిషన్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 11

తిరుపతిలోని భూమిని స్వాధీనం చేసుకొనడానికై రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరి 20 తేదీన జారీచేసిన 103వ నెంబర్ జి. వో. అమలుపట్ల ఆక్షేపణ తెలుపుతున్న ఐదు రిట్ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు నిన్న విచారణను స్వీకరించారు.

ప్రభుత్వానికిగాని, లేక ఒక స్థానిక సంస్థకుగాని లేక ఒక కంపెనీకిగాని కావలసిన భూమిని స్వాధీనం చేసుకొనడానికి చర్యలు కైకొనే అధికారం చట్టరీత్యా ఒక్క ప్రభుత్వానికే ఉన్నదని ఒక వ్యక్తికిగాని లేక సంస్థకుగాని ప్రయోజనం చేకూర్చడానికి భూమిని స్వాధీనం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి భూమి స్వాధీన చట్టం క్రింద సంక్రమించలేదనీ, ఈ భూమిని స్వాధీనము చేసుకొని తిరుపతి దేవస్థానానికి అప్పజెప్పడానికి ప్రభుత్వ ఉత్తర్వు ఉద్దేశమని పిటిషనర్లు రిట్ పిటిషన్లలో తెలిపారు. నాలుగు హామీలలో జవాబు దవ్వాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి ప్రతివాదులకు నోటీసు జారీ చేసారు. పిటిషనర్లు తరపున శ్రీ డి. నరసిరాజు, యం. రామచంద్రారెడ్డి వాదించారు.

కౌన్‌తాన్‌పల్లి పాఠశాల ఎన్నికలు

కౌన్‌తాన్‌పల్లి, జూలై 11

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలోని కౌన్‌తాన్‌పల్లి అప్పర్ ప్రైమరీ పాఠశాల ఎన్నికలు ఇటీవల జరిగినవి. ఈ క్రింద పేర్కొన్నవారు ఎన్నికైనారు.

శ్రీ టి. కైలాంరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ వి. రాంచెంద్రము ఉపాధ్యక్షుడుగా, శ్రీ పి. కృష్ణేశం, కార్యదర్శిగా శ్రీ కె. చంద్రశేఖరం కోశాధికారిగా ఎన్నికైనారు.

శ్రీ పి. శ్రీనివాస్ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కేశవన్నారెడ్డి. వ్యవసాయశాఖా మంత్రిగా శ్రీ కె. శామలాబాయి, విద్యాశాఖా మంత్రిణిగా, శ్రీ ఎస్. రాంచంద్రారావు, క్రీడా శాఖా మంత్రిగా, శ్రీ ఎస్. పోచయ్య సాంస్కృతిక మంత్రిగా, శ్రీ ఎస్. యాదగిరి క్రమశిక్షణ మంత్రిగా ఎన్నికైనారు.

కలకత్తా ట్రామ్ సర్వీస్ నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలని నిర్ణయం

కలకత్తా, జూలై 11 (పి.టి.ఐ)

కలకత్తానగరంలో పౌరులప్రయాణసౌకర్యాలప్రతిష్టంభన ఏర్పడకుండా నివారించడానికై కలకత్తా ట్రామ్‌వే కంపెనీని ప్రభుత్వమే మూడేళ్లపాటు నిర్వహించాలని బెంగాల్ మంత్రివర్గం నిర్ణయించినది.

ప్రభుత్వం ఈ విషయంలో ఒక బిల్లు ముసాయిదా రూపొందిస్తున్నదని, ఈ వారాంతంలోగా ఈ బిల్లును శాసనసభకు సమర్పించనున్నామని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

మంత్రివర్గంలో కొన్నితీ నిర్ణయాన్ని ప్రధానికి తెలియజేశారు. బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఈ విషయం ఢిల్లీలో ప్రధానమంత్రితో చర్చించి ఈ నిర్ణయం పట్ల కేంద్రానికి ఎట్టి ఆక్షేపణ లేదనే అభిప్రాయంతో నిన్న కలకత్తాకు తిరిగి వచ్చారు.

రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి కూడా ఈ విషయం తెలియజేసినట్టు వారు ఇందుకు సుముఖంగా ఉన్నట్టు తెలిసినది.

బీహార్ యూనివర్సిటీలో ఇంగ్లీషు అప్షనల్ సబ్జెక్టుగా నిర్ణయం

ముజఫర్‌పూర్ జూలై 11 (యు. ఎన్. ఐ)

బీహార్ యూనివర్సిటీ. బి. ఏ మొదటి భాగం పరీక్షలలో, ఇంగ్లీషును ఐచ్ఛికాంశం చేయడానికి బీహార్ విశ్వవిద్యాలయం నేడు నిర్ణయించింది.

ఈ ప్రతిపాదనను భాగల్‌పూర్ యూనివర్సిటీ ఆమోదించలేదు. పాట్నా, మగధ విశ్వవిద్యాలయాలు ఇంకా ఈ విషయమై ఏ నిర్ణయానికి రాలేదు.

భూమిశిస్తు విధానంపై అసెంబ్లీలో చర్చకు తేదీ నిర్ణయ సమస్య

హైదరాబాదు, జూలై 10 ఎ.ఎన్.ఎస్.

రాష్ట్ర ప్రభుత్వ భూమిశిస్తు విధానంపై రెండు గంటల చర్చను తిరిగి ఎప్పుడు కొనసాగించడం అనే విషయాన్ని ముఖ్యమంత్రితో మూడవమ్యాన్ మంత్రితోనూ చర్చించి నిర్ణయించుకోవాలని ప్రతిపక్ష సభ్యులకు స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో సూచించారు.

ధన్‌బాద్ వద్ద మేజిస్ట్రేట్‌ను ఘెరావ్ చేసిన కార్మికులపై కాల్పులలో ఇద్దరి మరణం

ధన్‌బాద్, జూలై 11 (యు.ఎన్.ఐ)

డ్యూటీపై ఉన్న మేజిస్ట్రేట్‌ను ఘెరావ్ చేసిన పెయ్యిమంది కార్మికులపై పోలీసులు నేటి సాయంకాలం కాల్పులు జరపగా ఇద్దరుమరణించారు. మరో 26మంది గాయపడ్డారు. మింగ్రా ఇటుకలు, సిలికాబార్క్స్‌కు చెందిన పెయ్యి మంది కార్మికులు అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఆక్కడికి 20 మైళ్ళ దూరంలోఉన్న ఫ్యాక్టరీపక్క మేజిస్ట్రేట్‌ను ఫ్యాక్టరీ యజమానిని, పోలీసులను ఘెరావ్ చేశారు.

జనం ఇటుకపెడ్డెలు, రాళ్లు, కాణాలతో దాడిచేశారు. మూడు సార్లు కాల్పులు కూడా జరిపారు. పోలీసులు మొదట లాఠీప్రయోగించి ఆ తర్వాత 15 రౌండ్లు కాల్చారు.

మేజిస్ట్రేట్లు, కొందరు పోలీసులు, కాపలా సిబ్బంది ఈ దాడిలో గాయపడ్డారు.

గాయపడిన వారిని ధన్‌బాద్ ఆస్పత్రిలో చేర్చారు.

ధన్‌బాద్ డిప్యూటీ కమిషనర్, పోలీసుసూపరింటెండెంట్ అల్లరిజరిగిన స్థలానికి వెళ్ళారు.

ఇంతవరకు 26 మందిని అరెస్టు చేశారు.

దేశమంతటా అధిక సంఖ్యలో పబ్లిక్ టెలిఫోన్ల ఏర్పాటు

లోక్‌సభలో మంత్రి గుజ్రాల్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 11 (యు.ఎన్.ఐ)

తాము ఎంత గట్టిగా ప్రయత్నించినప్పటికీ ప్రజలుకోరుతున్న టెలిఫోన్లన్నింటినీ నాణ్యత ప్రణాళికలో సమకూర్చజాలమని కమ్యూనికేషన్స్ శాఖలో స్టేట్ మంత్రి శ్రీ విద్యా, గుజ్రాల్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుత దేశంలో 40 లక్షల టెలిఫోన్లు అవసరమనిఅంచనా 1971నాటికి 10 లక్షలు టెలిఫోన్లు మాత్రమే ఏర్పాటు చేయడం సాధ్యమవుతుంది అని ఆయన చెప్పారు.

ఈ శాఖ పద్దులపై జరుగుతున్న చర్చలో జోక్యం కలిగించుకొంటూ ప్రస్తుతం దేశంలో 9.64 లక్షల టెలిఫోన్లున్నాయని, కొత్తగా టెలిఫోన్లు కావాలంటూ దరఖాస్తు పెట్టుకొన్న వారి సంఖ్య 3.5 లక్షలని ఆయన చెప్పారు.

టెలిఫోన్ సౌకర్యాలను విస్తరించడానికి ధనాభావం, యంత్రపరికరాల కొరత పెద్దఅడ్డంగా ఉన్నదని ఆయన చెప్పారు. ఎన్ని టెలిఫోన్లు నెలకొల్పినా ఇంకా కొత్తవి కావాలనే వారి సంఖ్య దినదినమూ పెరిగిపోతున్నదని కూడా ఆయన చెప్పారు.

స్వయంగా టెలిఫోన్లు పెట్టుకోలేని వారి సౌకర్యార్థమై దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ విశేషంగా పబ్లిక్ టెలిఫోన్‌లను ఏర్పాటు చేయాలని తమ అభిమతమని, ప్రతివారికీ కొద్ది దూరంలోనే టెలిఫోన్ అందుబాటులో ఉండడానికి వీలుగా బాలాశాతం ఫోన్‌లను పబ్లిక్ కాల్ ఆఫీసుల కోసం ప్రత్యేకిస్తామని ఆయన చెప్పారు.

ఢిల్లీలో ఈ సంవత్సరం కొత్తగా 23 వేల లైన్లను ఏర్పాటు చేసామని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

టెలిఫోన్‌లు గలవారు స్వయంగా ట్రంక్ ఫోన్‌లు చేయడానికి ప్రస్తుతం గల ఇబ్బందులను 1968 మధ్య భాగం వరకు చాలాభాగం తొలగిస్తామని ఆయన చెప్పారు.

సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా టెలిఫోన్ విభాగాన్ని తంతి, తపాలాశాఖనుండి విడదీయాలన్న సూచనను ఆయన వ్యతిరేకించారు.

తపాలాశాఖ నిర్వహణను గురించి ప్రస్తావిస్తూ, ఈ శాఖలోని సిబ్బందికి గృహవసతి కల్పించడానికై నాల్గవ ప్రణాళికలోభూమిని సేకరించడానికై 5 కోట్లు గృహనిర్మాణానికై 10కోట్లు కేటాయించామని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

టెలిగ్రాంలలో చాలాభాగం పోస్టు ద్వారా పంపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్న ఆరోపణను ఆయన అంగీకరించలేదు. అనివార్య కారణాలవల్ల టెలిగ్రాంలలో 1,8 శాతం మాత్రమే పోస్టు ద్వారా పంపిణీ అవుతున్నాయని ఆయన చెప్పారు.

మన తపాలా బిళ్ళలను అత్యంత ఆకర్షణీయంగా రూపొందించి, మరింత విదేశీమారకద్రవ్యం ఆర్జించే విషయం చర్చించడానికై కళాకారులు, పండితులు సమావేశం ఈ సంవత్సరంలోనే ఏర్పాటు చేయదలచుకొన్నట్టు శ్రీ గుజ్రాల్ చెప్పారు.

పాకిస్తాన్‌లోని భారత ఖైదీల విడుదల కోసం ప్రభుత్వ కృషి విఫలం

లోక్‌సభలో చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, జూలై 11 (యుఎన్ఐ)

1965 సెప్టెంబరులో సంఘర్షణ ప్రారంభమైనతర్వాత పాకిస్తాన్ నిర్బంధంలోకి తీసుకున్న 77 మంది భారతీయులు ఇంకా నిర్బంధంలోనే ఉన్నారని నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా చెప్పారు. జనసంఘ సభ్యుడు శ్రీ యస్. యన్. కొఠారి ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై విదేశాంగమంత్రి ప్రకటనచేస్తూ, పాకిస్తాన్ నిర్బంధించిన భారత పౌరుల విడుదల కోసం ప్రభుత్వం చేపట్టిన కృషి విఫలమైనదని చెప్పారు. నిర్బంధ శిబిరాలలో పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నట్టు వార్తల లద్వారా తెలిసినదనీ, 77 మంది భారత పౌరులలో లోందరు మైనర్లు ఉంటారని శ్రీ చాగ్లా చెప్పారు.

నిర్బంధంలోఉన్న భారత పౌరులను కలుసుకొని, స్వదేశంలో వారి బంధుమిత్రులకు వారి యోగక్షేమాలను తెలియచేసే నిమిత్తంపాకిస్తాన్‌లోఉన్న భారతదౌత్యాధికారులునిర్బంధశిబిరాలు సందర్శించడానికి ప్రయత్నాలుచేస్తారు. అమాయకులైన కొందరి విడుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదనీ. వాటిలో కొందరు మైనర్లు పొరబాటున సరిహద్దులుదాటి పాకిస్తాన్‌లో ప్రవేశించారని శ్రీ చాగ్లా చెప్పారు.

1965 సెప్టెంబర్‌లో సాయుధసంఘర్షణ ప్రారంభమైన తర్వాతనివిధవారాలపై మొత్తం 8,886 మందిభారత పౌరులను పాకిస్తాన్‌లోనిర్బంధించారనీ, పోరాటం ముగిసిన తర్వాత 1966 ఫిబ్రవరిలో ఖైదీల మార్పిడి కార్యక్రమం క్రింద చాలా మంది స్వదేశానికి తిరిగి వచ్చారనీ, 77 మంది ఇప్పటికీ పాకిస్తాన్ నిర్బంధంలో ఉన్నారని విదేశాంగ మంత్రి వివరించారు.

ఇప్పటికీ నిర్బంధంలోఉన్న వ్యక్తుల పేర్లు, ఇతర వివరాలు తెలియ చేయవలసినదిగా ప్రభుత్వం పాకిస్తాన్‌కువేసిన విజ్ఞప్తికి సమాధానమేలేదని ఆయన చెప్పారు.

అవినీతి ఆరోపణపై ముగ్గురు ఆఫీసర్లకుశిక్ష

న్యూఢిల్లీ, జూలై 11

గడచిన మేనెలలో కేంద్ర నేర పరిశోధనశాఖ వారు దర్యాప్తుచేసిన 17 కేసులలో నిందితులకుశిక్షవిధించబడింది. ముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లు, 13 మంది ఇతర ప్రభుత్వోద్యోగులు, 7 మంది ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన కేసులివి. న్యాయస్థానాలు నిందితులకు జైలుశిక్ష 14వేల రూపాయలకు పైగా జుర్మానా విధించాయి.

కేంద్ర నేరపరిశోధనశాఖవారు 250 కేసులలో బహిరంగ విచారణలు జరిపారు. 36మంది గెజిటెడ్ ఆఫీసర్లు, 262 మంది ఇతర ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన కేసులివి.

ఈ గెజిటెడ్ ఆఫీసర్లలో 11 మంది రైల్వేలకు, నలుగురు కస్టమ్స్ శాఖకు, ఇద్దరు మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌కు, ఇద్దరు ఆదాయపు పన్నుశాఖకు, ఒకరు ఎక్సైజ్ శాఖకు, ఒకరు రక్షణ సేనల శాఖకు ఉత్పత్తి, సరఫరాల శాఖకు, ఒకరు సెంట్రల్ పబ్లిక్ వర్క్సుశాఖకు, ఒకరు కేంద్ర పాలిత ప్రాంతాలకు, నలుగురు పబ్లిక్ రంగంలో యేర్పాటైన సంస్థలకు ఆరుగురు ఇతర మంత్రిత్వ శాఖలకు డిపార్టు మెంటులకు చెందినవారు.

తొమ్మిది కేసులలో వలపన్ని ప్రభుత్వోద్యోగులు లంచం పుచ్చుకుంటుండంగా పట్టుకోడం జరిగింది. హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్‌కు చెందిన మెడికల్ సూపరింటెండెంట్ ఒకరు, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్టుమెంటుకు చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్ ఒకరు, రైల్వేలకు చెందిన పర్మినెంట్‌వే ఇన్‌స్పెక్టరు ఒకరు, వీరిలో వున్నారు.

దర్యాప్తు కాలంలో 30 కేసుల విషయంలో దర్యాప్తు పూర్తిచేసి, క్రమవిరుద్ధమైన పనులు చేశినందుకు అభియోగాలను దాఖలు చేసారు. లంచగొండితనం, దుర్వర్తన, మోసం, నమ్మకద్రోహం, మొదలైన నేరాలకు ఒక గెజిటెడ్ ఆఫీసరు. 23 మంది ఇతర ప్రభుత్వోద్యోగులు అభియోగాలకు గురైనారు.

హోమ్‌గార్డ్ శిక్షణ కేంద్రం

హైదరాబాదు జూలై 11

లంగర్‌హౌస్ హోంగార్డ్స్ శిక్షణ కేంద్రంలో, 1967 జూలై 21వ తేదీ నుండి పౌరుల ప్రయోజనార్థం పౌర రక్షణ శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఆప్రాంతానికిచెందిన శరీర దార్ఢ్యంగల యువతీయువకులందరు యీ అవకాశాన్ని వినియోగించుకుని 1967 జూలై 21వ తేదీ నుండి 9 రోజులపాటు ఉదయం 6-30, 8-00 గంటలమధ్య పైన తెల్పిన ప్రదేశంలో జరిగే శిక్షణ లో పాలొనవచ్చు.

మెక్సికో కళాశాలలో భారతదేశ చరిత్ర, సంస్కృతంఅధ్యయనం

న్యూఢిల్లీ, జూలై 11

మెక్సికోలో ఒకకళాశాలలో మధ్యయుగంనాటిభారతదేశచరిత్రసంస్కృతీ భాషా సాహిత్యాలను గురించి అధ్యయనం చెయ్యడానికిగాను ఈసంవత్సరం రెండు శిక్షణ తరగతులు ప్రారంభించారు. కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ పాండ్యోల్ ముఖర్జీ ఈ కళాశాలలో ఇందుకు సంబంధించిన వివిధ విషయాలపై ప్రసంగాలుచేస్తారు.

ప్రాచ్యభూమి దేశాల సాంస్కృతిక విలువలను పరస్పరం సమంగా అవగాహన చేసుకొని అభినందించడానికి వీలు కల్పించేందుకు ఉద్దేశించిన ప్రపంచవిద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ బ్యూరో ఫర్ కల్చర్ ఈ కళాశాలలో కార్యక్రమం ప్రారంభించింది. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలలో లాటిన్, అమెరికా దేశాలు చరిత్రాదివిషయాలు అధ్యయనం చెయ్యడానికి అవకాశం కల్పించారు. ఇందులకు ప్రతిగా ఇప్పుడు మెక్సికో కళాశాలలో ఇటువంటి సౌకర్యం కల్పించడం జరిగింది. బొంబాయి విశ్వవిద్యాలయంలో లాటిన్ అమెరికా దేశాల చరిత్రాది విషయాలపై అధ్యయనం జరుగుతున్నది. భారత దేశంలో మూడువిశ్వవిద్యాలయాలలో స్పెయిన్ దేశపు భాష, రెండు విశ్వవిద్యాలయాలలో పోర్చుగీసు భాష నేర్పడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఎన్. సి. సి. కేడెట్లకు సైనిక శిక్షణ

న్యూఢిల్

వాణిజ్యభూమి

నిజామ్‌షుగర్ ప్రిఫరెన్స్ షేర్లధర తగ్గుదల

హైదరాబాదు, జూలై 11

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో నేడు ప్రిఫరెన్స్ వాటాల జాబితాలోని నిజామ్ సుగర్స్ (4 శాతం) వాటాలలో వ్యాపారం జరిగి వాటి ధర క్రిందటి ముగింపుధర నుండి 75 పైసలు తగ్గి 18-25 వద్ద ముగిసింది. మిగిలిన కంపెనీల వాటాల ధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు

(జూలై 10)

ఆర్డినరి వాటాల జాబితా:

టెక్‌స్టయిల్స్: అజమ్‌జాహిమిల్స్ 40-00; కె.బి.ఆర్ మిల్స్ 50-00; ఎమ్.ఎస్.కె. 1-00; సిరిసిల్క్ 7-12; ఉస్మాన్‌షాహి 25-00; మార్వలక్ష్మి 10-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00; వస్‌గన్ టెక్‌స్టయిల్స్ 100-00; తెలంగాణాస్పిన్నింగ్ 10-00 విజయా స్పిన్నింగ్ 10-90, ఆంధ్రా కాటన్ 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 25-00; నూపర్ స్పిన్నింగ్ 10-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్స్ 10-50; కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-37; బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 3-10; కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12; హిందుస్తాన్ పోలిమర్స్ 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-25, ఆంధ్రాప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్‌సుగర్ 89-66.

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్స్ 11-25; మోపెడ్స్ ఇండియా 10-00, ఆంధ్రాఫౌండ్రి 10-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40; వజీర్ సుల్తాన్ 28-50; తుంగభద్రా ఇండస్ట్రీస్ 13-08; హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75, ఆనెస్టస్ సిమెంట్స్ 42-00, ఇండియన్ డెటోనేటర్స్ 108-88, ఆటోఫిన్ లిమిటెడ్ 45-00; శ్రీ రామశ్రీ ఫైబర్సెమన్ 19-00; ఉషాఫోర్జ్ 10-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- సిల్క్‌సిల్క్ 6 శాతం 125-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 మార్వలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00. వస్‌గాన్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 100-00 ఆంధ్రా కాటన్ 9.5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 100-00 విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00. మదనపల్లి స్పిన్నింగ్ 9.5 శాతం 50-00. నూపర్ స్పిన్నింగ్ 10 శాతం 100-00. నిజామ్‌సుగర్ 5 శాతం 16-25 నిజామ్ సుగర్ 4 శాతం 18-25 సిర్పూర్ పేపర్ 6 శాతం 80-00 ఆంధ్రాప్రదేశ్ పేపర్ 9.5 శాతం 100-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 76-00 పనస్‌మునిమెంట్ 9.3 శాతం 92-55 ఆంధ్రా ఫౌండ్రి 9.5 శాతం 100-00 ఉషాఫోర్జ్ 10 శాతం 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు :- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 4 1/2 శాతం (1974) 89-00. 4 1/4 శాతం (1970) 90-00 (1972) 88-00 4 శాతం (1967 95-00. (1968) 94-00 (1969) 92-00 (1971) 86-00 5 1/2 శాతం (1977) 93-00 (1978) 92-00 హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00. (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00. 5 శాతం (1976) 88-00, 5 3/4 శాతం (1977) 89-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 950-00.

రైల్వేలు:- ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 210-00 ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00

నూనెగింజల ధరలు

బొంబాయి, జూలై 11

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో నేడు వేరుసెనగ నూనె. ఆముదాలు (రెడీ ధరలు) ధరలు తగ్గుదల చూపాయి. వాయిదా మార్కెట్‌లో ఆముదాల ధర స్వల్పంగా తగ్గింది. అవిసెధర ఇంచుమించు మార్పు లేకుండా ముగిసింది. మొత్తంమీద ఆముదాలలో 8 వేల బ్యాండీల వ్యాపారం జరిగింది.

ఆముదాలు (సెప్టెంబరు) తగ్గు స్థాయిలో 140-87 వద్ద ప్రారంభమై 141-62 వరకు పెరిగి 140-75 కి తగ్గి చివరకు 140-87 వద్దనే ముగిసింది.

వేరుసెనగ రెడీ 97-00 వేరుసెనగ నూనె రెడీ 41-10.

అవిసెలు రెడీ 98-00 అవిసెనూనె రెడీ 41-50.

ఆముదాలు రెడీ మద్రాస్ 70-50 నుండి 68-50 కి తగ్గింది.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, జూలై 11

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో నేడు కొన్ని కంపెనీల వాటాలలో మాత్రం వ్యాపారం పల్చగా జరిగి లేరాలు ముఖ్యంగా మిశ్రమ జాబితాలోని కంపెనీల వాటాలలో విరివిగా జరిగాయి.

ప్లాంటేషన్స్‌లో పెరయ కరమలై వాటాల ధర 6 పైసలు పెరిగింది.

మిశ్రమ జాబితాలో దాల్మియా సిమెంట్స్ వాటాలధర 23 పైసలు ఇండియా సిమెంట్స్ 2 పైసలు మెట్టూర్ కెమికల్స్ 7 పైసలు తగ్గాయి.

ముగింపు ధరలు

(జూలై 11)

వాయిదా జాబితా

ఎక్కన్ సుగర్స్ 6-05; బ్లూమౌంటెన్స్ 2-00; కొచ్చిన్ మలబార్స్ 6-00; కన్సాలిడేటెడ్ కాఫీ 21-25; బొక్కర్ లానీవ్యాలీ 2-75; పెరియకరమలై 3-60; లక్ష్మి 59-50; మధుర 15-90, సౌత్ ఇండియా విస్కోస్ 102-00; తిరువాన్కూర్ రేయాన్స్ 12-39, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-25; ఆలోక్ టెక్స్‌టైల్స్ 5-35; దాల్మియా సిమెంట్స్ 11-45; మెట్టూర్ కెమికల్స్ 8-00. ఇండియా సిమెంట్ 5-51.

నగదు జాబితా.

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 93-50; 4 1/2 శాతం (1986) 92-25; మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 95-00; 4 1/4 శాతం (1972) 91-42; 4 1/2 శాతం (1974) 89-87.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 147-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 128-00; పంజాబ్ నేషనల్ బ్యాంక్ 19-75.

సుగర్స్:- ఆంధ్రా 11-14; కావేరి 64-00; ఇ.ఐ.డి 17-80; కె.సి.పి. 11-90; మైసూర్ 8-50.

రబ్బర్స్:- కైలానీ 4-75; మలంకరా 28-87; రాజగిరి 14-85; వైకుండం 22-00.

టీ:- దేవపాలా 25-80; హైరేంజ్ బురియా 9-45, హైల్యాండ్ 12-80 నాన్‌మఖ్ 18-15, పార్క్‌సైడ్ 23-00, ఫిర్‌మేడ్ 22-12, యునైటెడ్ నీలగిరి 18-75.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 17-20, రాజేంద్ర 18-50.

టెక్‌స్టయిల్స్:- బెంగుళూర్ వులెన్స్ 122-00, బకింగ్‌హామ్స్ 96-00 కోయంబత్తూర్ కాటన్ 103-37, కోయంబత్తూర్ పయోనీర్ 111-42, ధనలక్ష్మి 118-70, మెట్టూర్ 162-00 ప్రీమియర్ 111-00, రాజలక్ష్మి 48-07 వాసంత్ 140-60, వెంకటేశ 110-76.

సిమెంట్స్:- ఎసిస్సా 10-65.

కెమికల్స్:- ఫ్యాక్టస్ 3-50, తిరువాన్కూర్ కెమికల్స్ 19-37.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 టూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 178-00.

మిశ్రమజాబితా:- బిన్ని 180-00 కార్బొరండమ్ 155-00 మద్రాసు రబ్బర్ 10-00, ఫ్రీస్ కన్స్ట్రక్షన్ 2-15. రాల్లీ ఇండియా 117-50 టెక్స్‌టూల్స్ 64-50 యునైటెడ్ ప్రొడక్ట్స్ 10-12 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 132-00.

నగర మార్కెట్

హైదరాబాద్, జూలై 11

రెడీధరలు:-

ఆముదాలు 140-00.

ఆముదం 80-50.

వేరుసెనగ 162-00.

వేరుసెనగనూనె 41-00

వేరుసెనగపిట్టు 44-00

కలకత్తా స్టాక్‌మార్కెట్

కలకత్తా, జూలై 11

కలకత్తా స్టాక్‌మార్కెట్‌లో నేడు వ్యాపారం మందకొడిగా సాగింది. ఇండియన్ బరన్స్ వాటాలలో తగ్గుదల నేడుకూడా కానబడింది. మొత్తంమీద వ్యాపారం పరిమితంగా జరిగింది.

ముగింపు ధరలు (జూలై 11)

క్లియర్డ్ సెక్యూరిటీలు :- బిర్లా 21-80, డన్‌లప్ 19-00, హిందుస్తాన్ మోటార్స్ 13-60, ఇండియన్ కాపర్ 2-40. ఇండియన్ అల్యూమినియమ్ 2-35, కోరామ్ ఇండస్ట్రీస్ 17-70, ఇండియన్ కేబుల్ 14-90. ఇండియన్ బరన్ 14-12, జె. కె. కాటన్ 5-70, శ్రీ గోపాల్ 13-80, టైపూర్ 11-70, రోహ్‌టాస్ 7-70, పీరియంట్ పేపర్స్ 17-10.

నాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు :- 3 శాతం రుణం (1986) 53-90.

బ్యాంకులు :- యునైటెడ్ (10-00) 7-00.

కాటన్స్ :- ఎల్జిన్ 14-87. భారత్ కామర్స్ 13-00.

బొగ్గు :- రేవా 39-75. వెస్టర్న్ బెంగాల్ 5-25.

జనపనార :- న్యూ సెంట్రల్ 5-35.

ఇంజనీరింగ్స్: బర్న్ 68-00; ఇండియన్ స్టాండర్డ్ వ్యాగన్ 8-75; జెన్సప్ 18-00; కుమర్ ధూలి 2-50.

మిశ్రమ జాబితా: కెమికల్స్ అండ్ పైరర్స్ 28-50; ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 17-25; అపోలో యెడ్ బ్యాటరీ 14-13; కాల్మర్ లారీ 102-00; ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 10-75; గుడ్ ఇయర్ 21-12; హిందుస్తాన్ అల్యూమినియమ్ 19-31; హిందుస్తాన్ పిల్కింగ్టన్ గ్లాస్ 8-50; హోరెమిల్లర్ 4-00; ఇండియర్ టొబాకో 8-75; ఇండియన్ ఆక్సిజన్ 13-37; జయశ్రీ టి ఇండస్ట్రీస్ 10-87; మార్టిన్ బర్న్ 18-50; ఫిలిప్స్ కార్బన్ 17-00; ఫిలిప్స్ ఇండియా 23-75; షావాలెస్ 12-31; యూనియన్ కార్బైడ్ 25-12; యూనివర్సల్ కేబుల్ 12-37; యూనివర్సల్ ఎలక్ట్రిక్ 7-50; ఇండో బర్మా..యిల్ 11-75, ఇండియన్ పేపర్ పల్ప్ 6-75 టెటాఘడ్ పేపర్ 6-12, మిడ్నపూర్ కమర్షియల్ 37-75.

టీ:- బాస్మతియా 11-12.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- ఎల్జిన్ 8 (శాతం) 94-00, స్వదేశీ 4-31, హరారా 'ఎ' (ప్రిఫరెన్స్) 84-50, కలకత్తా ఎలెక్ట్రిక్ 8-31. ఇండియన్ బరన్ 72-00.

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి, జూలై 11

బొంబాయి స్టాక్ మార్కెట్ వ్యాపారంలో నేడు పేర్లధరల పోకడలు సంకుచితంగా ఉన్నప్పటికీ ప్రారంభ దశలో మెరుగుగా ఉన్నాయి. క్రమేణా ఇండియన్ బరన్స్ వాటాలధర తగ్గుదల చూపగానే ఇతరత్రా ధరలు కూడా తగ్గుదల చూపాయి.

స్టీల్స్‌లో జాతాఆర్డినరి వాటాల ధర 107-50 వరకు పెరిగి చివరకు మార్పులేకుండా 107-00 వద్ద ముగిసింది. ఇండియన్ బరన్స్ ప్రారంభంలో 14-86 కి పెరిగినా తిరిగి 14-12 కి తగ్గి చివరకు 14-16 వద్ద ముగిసింది.

టెక్‌స్టయిల్స్‌లో కోహినూర్ 5 పాయింట్లుతగ్గి 170-00 వద్ద ముగిసింది సెంచరీ 544-50 కి పెరిగినా చివరకు స్వల్పపెరుగుదలతో 540-50 వద్ద ముగిసింది. స్టాండర్డ్ 412-00 వద్ద దృఢంగా ప్రారంభమై స్వల్ప పెరుగుదలతో 409-00వద్ద ముగిసింది.

మిశ్రమజాతిలోనూ జాతాకెమికల్ 18-80 వరకు పెరిగి చివరకు 18-56 వద్ద, ముగియగా 14-64 వరకు పెరిగినా సిండియాస్టీల్ కంపెనీవాటాల ధర 14-56వద్ద ముగిసింది. జాతా ఇంజనీరింగ్ 197-00కి పోల్టాస్ 197-59కి, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 196-00కి స్వల్పంగా పెరిగాయి. ఇండియన్ టైప్‌రైటర్ 215-00వద్ద మార్పు లేకుండా ముగిసాయి. గ్వాలియర్ రేయాన్స్ 25-40కి హిందుస్తాన్ మోటార్స్ 13-56కి, కేపకల్ రేయాన్స్ 444-50కి, తగ్గగా ప్రిమియర్ ఆటో ఒక పాయింటు తగ్గి 64-00వద్ద ముగిసింది.

విద్యుచ్ఛక్తి పథకాలు

(1వ పేజీ తరువాయి)

(1) నాగార్జునసాగర్ నుండి శ్రీశైలానికి. (2) శ్రీశైలం నుండి కడపకు 220 కిలోవాట్ల టవర్లు ట్రాన్సుమిషనులైను చేరగాయి. ఇవి మద్రాసుతోనూ అంతరాష్ట్ర కనెక్షన్‌లోని ముఖ్య కనెక్టింగ్ లైనుకూడా ప్రభుత్వ గ్రిడ్డులో భాగం గానుంటాయి. అందువేత శ్రీశైలంలో పవరు స్టేషను ఎప్పుడు కార్యరూపం దాల్చినప్పటికీ దానితో నిమిత్తంలేకుండా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ప్రసారం చేయడంకోసం ఈ ట్రాన్స్‌మిషను లైన్లు, సబ్‌స్టేషన్లు వెంటనే అవసరమౌతాయి.

ట్రాన్సు మిషను లైన్ల కోసం 1967-68 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుబడ్జెటు అంచనాలో రూ. 105.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

క్రొత్త ప్రాజెక్టుల పరిశీలన

క్రొత్త విద్యుచ్ఛక్తి స్థలాల పరిశీలనకొనం ప్రభుత్వం ప్రత్యేక పరిశీలనా నిబ్బందిని మంజూరుచేసింది. ఈ క్రింది ముఖ్యపథకాలు పరిశీలించబడుతున్నాయి. ప్రాజెక్టు నివేదికలు వివిధ దశలలో తయారుచేయబడుతున్నాయి. పోచంపాడు, ఇచ్చంపల్లి. ప్రాణహిత, ఎగువకృష్ణా, కుంతల.

పై పనులు కొనసాగించే నిమిత్తం 1967-68 ప్రభుత్వం బడ్జెటు అంచనాలలో రూ. 10-00 లక్షల కేటాయింపు జరిగింది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు

కొత్తగూడెం థర్మల్ పథకం. మొదటిదశ కొత్తగూడెం సమీపంలో పాలించబడ్డ 60 మెగావాట్ల యూనిట్లు రెంటిని వెలకొల్పటానికి పవర్ హౌసుకు నీరు సరఫరాచేసేందుకు కన్వెయరానికి పుట్టిడాములు నిర్మించడానికి, అవసరమైన ట్రాన్సుమిషనులైన్లు సబ్‌స్టేషన్లు ఏర్పాటుచేయడానికి ఈ పథకం ఉద్దేశించబడింది.

ఈ పథకం తాలూకు సివిల్ పనులన్నీ 1968-69 లో పూర్తికాగలవని అంచనాపడుతున్నది. ఈ పథకంకోసం 1967-68 బోర్డు బడ్జెటు అంచనాలో రూ 250.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

రామగుండం థర్మల్ పథకం పవర్ స్టేషను (ఏ. ఐ. డి. యూనిట్) క్రింద 62.5 మెగావాట్ల శక్తిగల ఒక సెట్టును రామగుండంలో వెలకొల్పడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 1968 డిసెంబరు నాటికి ఈ యూనిటు పని ప్రారంభించగలదని అంచనాపడుతున్నది 1967-68 వ సంవత్సరానికి సంబంధించిన బోర్డు బడ్జెటు అంచనాలో ఈ పథకం కోసం రూ. 300.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

ట్రాన్స్‌మిషను, డిస్ట్రిబ్యూషను పథకాల క్రింద రాష్ట్రం మొత్తంమీద ఉన్న 220.131,66 కె. వి. లైన్లు సబ్‌స్టేషన్ల క్రిందకు వస్తాయి. 1967-68 లో బోర్డు బడ్జెటు అంచనాలో ఈ పథకాల కోసం రూ. 848.80 లక్షల మొత్తం కేటాయించబడింది.

క్రొత్త పథకాలు :-

(1) దిగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం :- మొదటిదశలో 100 మె.వా శక్తిగలిగిన 4 సెట్లను వెలకొల్పటానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 100 మె.వా. గలిగిన తొలియూనిటు 1970-71 లో పనిచేయడం ప్రారంభించగలదని అంచనాపడుతున్నది. 1967-68 బోర్డువారి బడ్జెటు అంచనాలో ఇందుకోసం రూ. 150.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

కొత్తగూడెం థర్మల్ పథకం (రెండవ దశ):- మొదటి దశ క్రింద ఇదివరలో పనిచేయడం ప్రారంభించిన 60 మె. వా. శక్తిగలిగిన రెండు యూనిట్లు కొనసాగిస్తూ 60 మె. వా. శక్తిగలిగిన మరి రెండు యూనిట్లను నిర్మించటానికి 1967-68 బోర్డు బడ్జెటు అంచనాలో ఈ పథకంకోసం రూ. 250.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

కొత్తగూడెం థర్మల్ పథకం (మూడవదశ):- మొదటి, రెండవ దశ పనులను కొనసాగిస్తూ కొత్తగూడెంలో 110 మె.వా.శక్తిగలిగిన రెండు యూనిట్లను 1967-68 బోర్డు బడ్జెటు అంచనాలో ఈ పథకంకోసం రూ. 10.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

ట్రాన్సుమిషను పథకం (నాల్గవ పంచవర్ష ప్రణాళిక) వ్యవసాయేతర సర్వీసు కనెక్షన్లతో సహా డిస్ట్రిబ్యూషన్ పథకం నిమిత్తం 1967-68లో ట్రాన్సుమిషను పథకం కోసం రూ. 135 లక్షల మొత్తం కేటాయించబడింది. వ్యవసాయం కాకుండా ఇతర సర్వీసు కనెక్షన్లను కలుపుకొని సంపూర్ణ పథకంకోసం రూ. 200.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమానికి, అధికాహారోత్పత్తికివున్న ప్రాధాన్యం దృష్ట్యా నాల్గవ ప్రణాళికాకాలంలో మాత్రం ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరమైన ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. వ్యవసాయ పంపుసెట్లుకోసం విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇవ్వడం ఆ ప్రాంతంలో ఉన్న ఇతర వినియోగదార్లకు అదే సమయంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం విలువుతుందనే విషయం నొక్కి చెప్పబడింది.

1967-68లో అత్యమత్యో పరిమిత నిధులలో ఉత్తమ ఫలితాలను సాధించాల్సిన అవసరం దృష్ట్యా అసంపూర్తిముగానున్న పనులను పూర్తి చేయడానికి, ఇదివరకే విద్యుదీకరింపబడిన గ్రామాలలో లోడు అభివృద్ధిని త్వరితరం చేయడానికి ఈ కార్యక్రమం పరిమితమై ఉండాలని నిర్ణయించబడింది. ఇదివరకే విద్యుదీకరింపబడిన ప్రాంతాల్లోని పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

సబ్-ట్రాన్సుమిషను, పంపిణీ లోడులు, గ్రామీణ విద్యుదీకరణకు గాను 1967-68లో రూ. 4.02 కోట్ల మొత్తం కేటాయించబడింది. ఈ కేటాయింపులో ఈక్రింది 75 000 కొత్త సర్వీసులకు కనెక్షనుఇవ్వడానికి ఇదివరకే 60 శాతంకు పైగా పని పూర్తియైన 552 గ్రామాల్లో పనులను పూర్తి చేయడానికి బోర్డు నిర్ణయించింది.

గృహోపయోగముకాని 8,050 పల్లెకు లైటింగు 800 ఎల్. టి. పారిశ్రామిక 1,000, వ్యావసాయిక, నీటిపనులు 25,000. హెచ్.టి. 150 జరుగుతున్న పనులను పూర్తి చేయడానికి, ఇదివరకే విద్యుద్దీకరింపబడిన గ్రామాల్లోని పంపుసెట్లను శక్తివంతం చేసే ఉద్యమాన్ని త్వరితరంచేయడానికి కనీసం రూ. 8.00 కోట్ల అదనపు మొత్తం అవసరమవుతుంది.

విద్యుచ్ఛక్తి బోర్డుకు ఋణాలు

1966-67లో ప్రభుత్వం రూ. 23.54 కోట్ల ఋణాన్ని విద్యుచ్ఛక్తి బోర్డుకు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 1967-68లో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు రూ. 214.00 లక్షల వరకు ఋణాన్ని ఇవ్వడానికి. బోర్డు బహిరంగ మార్కెట్‌లో ఇంకా ఎక్కువ ఋణాలను తీసుకోవడానికి అనుమతించడానికి కూడా సంకల్పించింది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు 1967-68లో విద్యుచ్ఛక్తి అమ్మకం మీద ఆశించిన మొత్తం ఆదాయం సుమారుగా రూ. 2.990,00 లక్షలు. ఈ పెరుగుదల ప్రధానంగా విద్యుచ్ఛక్తి టారిఫుల సవరణవల్లా, క్రొత్తయూనిట్ల ప్రారంభం ద్వారా లభ్యమయ్యే అదనపు విద్యుచ్ఛక్తి అమ్మకంవల్లా ఏర్పడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యావసాయిక, పారిశ్రామికాల వృద్ధి వాలావరకు విద్యుచ్ఛక్తి లభ్యతమీదనే ఆధారపడి ఉంది. కొత్తగూడెం మొదటిరెండు దశలు, ఎగువసీలేరువంటి పెద్ద ప్రాజెక్టులలో అధిక సెట్టుబడులు పెట్టినప్పటికీ గడచిన పక్షలో ఆంధ్ర ప్రదేశ్. విద్యుచ్ఛక్తి అభివృద్ధిలో వెనుకబడిఉన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలిసిందే. కొన్ని నెలలనుండి మాత్రమే మనం అదనపు విద్యుచ్ఛక్తి పొందగల్గుతున్నాము. మరికొన్ని నెలల్లో ఇంకా 240 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని అదనంగా పొందగల్గుతాము. ఆ విధంగా మనం తగినంత విద్యుచ్ఛక్తిని సమకూర్చుటలో బోనున్నాము. అంతేకాదు. విద్యుచ్ఛక్తిబోర్డు ఆదాయాలను ఎంతగానో ఇనుమడింపచేసుకొని ఈ బోర్డుకుచిరకాలంగా ఉంటున్న లోటును క్రమక్రమంగా తొలగించుకోడానికి దోహదం చేకూరుతుంది.

ఫోస్‌ఫోమిన్, శక్తిని పెంపొందించును, ఆకలిని అధికముచే యును, సహనశక్తిని హెచ్చించు-ను, శరీము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును

అవును — కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్‌ఫోమిన్...ది కాంప్లెక్స్ విటమినులు మల్టివిటమిన్ గ్లిసరోఫోస్ ఫేటుగల ఆకుపచ్చని సండ్ర రుచిగల టానిక్

SQUIBB® ®

SARABHAI CHEMICALS

shilpi sc 49/1

ప్రకటన

వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ వర్కర్స్ యూనియన్ జరుపుచున్న చర్యల వల్ల, హైద్రాబాద్, అజమాబాద్‌లోవున్న కంపెనీకి చెందిన ఫ్యాక్టరీ మరియు కార్యాలయాన్ని 10-7-1967 నుండి మూసివేయుచున్నారని తెల్పుటకు వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ మేనేజిమెంటు వారు విచారించుచున్నారు

1967 మే నెల నుంచి యూనియన్ కార్యవర్గ సభ్యుల బాధ్యతారహితమైన సలహాల వల్ల ఫ్యాక్టరీ పనివారలు భయపెట్టుచున్నందువల్ల "మందకొడిగా" పని చేయుట మొదలగు అనేక నిర్బంధపు చర్యలు జరుపుచున్న ఫలితంగా ఆ రోజు నుండి ఉత్పత్తి తగ్గిపోయింది ఈ విధమైన నష్టం కొద్ది రోజుల నుండి అత్యధికమైనందున కంపెనీకి అనేకంగా నష్టం కలుగుచున్నది.

అట్టి పనివారలు ప్రస్తుతం గుర్తింపబడని యూనియన్‌కు చెందిన వారు వీరు అనేక విధములైన ప్రదర్శనలు, అభ్యంతరకరమైన నినాదాలు, చప్పట్లు కొట్టుట పనివారలను మేనేజిమెంటుపై తిరుగుబాటు చేయించుట ఫ్యాక్టరీ ఆవరణ నుండి మేనేజిమెంటు సభ్యుల ప్రతిమల మోసుకొనిపోవుట, కంపెనీ ఆస్తికి నష్టం కల్గించుట దౌర్జన్యంగా విధేయతగా పనిచేయు పనివారల భయపెట్టుట మొదలగు చర్యలు జరుపుచున్నారు ఈ చర్యల వల్ల కొన్ని శాఖల్లోని పనివారలు భయపడి పనికి కూడా రావటం మానివేశారు

ఈ సందర్భంలో మేనేజిమెంటువారు కల్పించుకొని, క్రమశిక్షణ నెలకొల్పి, మామూలు ఉత్పత్తి కొనసాగించుటకు పనివారలను అనేక విధాలుగా యూనియన్‌తో కలిసి సంప్రదింపులు జరిపి న్యాయ సమ్మతమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పనివారలు దౌర్జన్య చర్యలు జరుపుట మానలేదు. ఈ స్థబ్దతవల్ల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయి ఫ్యాక్టరీ నడిపించుట అత్యంత కష్టసాధ్యమైనది.

ఈ పరిస్థితిలో వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ వర్కర్ల యూనియన్ గుర్తింపును రద్దు పరచుట కంటే మేనేజిమెంటుకు మరో మార్గం లేదు

అయితే యీ అవకాశాన్ని తీసుకొని మామూలు పనివారలందరికి తెలిపిన దేమనగా న్యాయ సమ్మతంగాని ప్రదర్శనలు జరిపి విధేయతతో పనిచేసే పనివారలపై దౌర్జన్య చర్యలు జరుపకుండా సక్రమమార్గంలో క్రమశిక్షణ ననుసరించి మామూలు ఉత్పత్తి కొనసాగించే యెడల మేనేజిమెంటు లాకౌట్ విరమించుకోగలదు.

ఈ సందర్భంలో కొనుగోలుదార్లకు, వ్యాపారస్తులకు జరిగే అసౌకర్యానికి మేనేజిమెంటువారి క్షమాపణ తెల్పుకొనుచున్నారు

"ప్యారీ మిఠాయిలు చాలా బాగుంటాయి కదా!"

ప్యారీ మిఠాయిలు వద్దనగలమా. ఎంతో రుచికరము పుష్టికరము. వంచుకోండి ఆనందించండి. ప్యారీ మిఠాయిలతో జీవితం ఆనందగా సాగిపోతుంది. వీటిని వాడండి. జింజెర్ స్నాప్స్ డెవన్ క్రీమ్ టాఫీ లాక్టో బాన్ బాన్స్ హెల్త్ ఫ్రూట్స్

Parry's

విశ్వసనీయమైన మిఠాయిలను తయారుచేయువారు. ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.

PRS 4024

నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతంతోగల అద్భుతమైన సాంఘిక గాథ

వనమ్‌కదాస్

బహు బేగమ్

(ఈస్ట్‌మన్ కలర్)



అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, లలితా పావర్, హెలెన్, జానీవాకర్

జమరుద్ నోబుల్

హైద్రాబాద్ హైద్రాబాద్

చిత్రాణి-నికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-45

—మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

29వ సంయుక్త వారం

రహత్‌మహల్

ముషీరాబాద్, హైద్రాబాద్

శీష్‌మహల్

అమీర్‌పేట్, హైద్రాబాద్

నేడు 2 ఆటలు: 6.00, 9-30

ఎస్.ఎస్.ఎ.పి. రిలీజ్

(LINK)

2 రోజులు మాత్రమే

వర్మశ్రీ పిక్చర్స్

"ప్రేమించి చూడు"

దర్శకత్వం: పి. పుల్లయ్య సంగీతం: మాష్టర్ వేణు

వాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రాజశ్రీ, కాంచన, గిరిజ

బసంత్ - హైద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6.00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

నవజీవన చిత్రము

పట్టుకుంటే పదివేలు

అప్సర-(లాల్‌దర్వాజ) హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3.00, 6-15, 9-30

(TRUPIX)

11వ సంయుక్త వారం!



సాగర్-హైద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

లక్ష్మి వరంగల్ | ప్రభాత్ నిజామాబాద్ | భారత్ టాకీస్ మహబూబ్‌నగర్

—వాణి రిలీజ్

(SKP)

నేడే చూడండి! నేడే చూడండి!!

దిల్‌షాద్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30

శ్రీదుర్గాకళామందిర్ వరంగల్

మక్దూమ్ సూచన

(1వ పేజీ తరువాయి)

మక్దూమ్ సూచించారు. జమీందారులకు ప్రత్యేకపరిహారం విషయంలో కూడా మూడుబోరియమ్ ప్రకటించాలని యన అన్నారు. అంతేలవారీ పద్ధతిపై వ్యవసాయోత్పత్తులపై పన్ను విధించాలి. కన్నులు బకాయాల వసూలును తీవ్రతరం చేయాలని ఆయన సూచించారు.

శాసనమండలివల్ల ఎట్టి ప్రయోజనం లేదు. దీనిపై చేస్తున్న వ్యయమంతా వృథాకాబట్టి శాసన మండలిని రద్దు చేయాలని మక్దూమ్‌మొహియుద్దీన్ కోరారు.

నిత్యావసర వస్తువుల ధరలు రోజుకొకటి జీవితం గడపడం కష్టతరంగా యారైనది కాబట్టి, ఈ పరిస్థితులలో ఉద్యోగుల తొలగింపునకు, ఫ్యాక్టరీలలో లేఆఫ్‌లకు శాశ్వతాలిక మూసివేతలకు పూనుకొనరాదని మక్దూమ్ అన్నారు.

చింతపండు, మిరపకాయలు, పప్పుదినుసుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి కాబట్టి వీటిని రేషనింగ్ దుకాణాలలో విక్రయించాలని ఆయన కోరారు. జీవన వ్యయ మాసిక ఆధారంగా కరువు భత్యం ఇవ్వడం ప్రారంభించినతరువాత. వేతనాల స్తంభన గురించి ఆలోచించవచ్చని ఆయన అన్నారు. రేషన్ దుకాణాలలో విక్రయిస్తున్న బియ్యంధర తగ్గించడానికి అవకాశంఉన్నదనిఆయన అన్నారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ హరిజన హాస్టళ్ల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి హాస్టళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు.

కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. రమోత్తమరెడ్డి ప్రసంగిస్తూ. లోటు ఉన్నదనే కారణంపై ఈ బడ్జెట్‌ను విమర్శించరాదని, భూమిశిస్తు కొత్త బిల్లును ఆమోదించిన తరువాత వచ్చే ఆదాయంతో ఈ లోటు భర్తీ అవుతుందని అన్నారు.

శ్రీ యస్. టి. పి. కూర్మాచార్యులు ప్రసంగిస్తూ, పరిపాలనా యంత్రాంగంలో మందకొడితనం ఎక్కువై పోతున్నదని. అరాచకం ప్రబలిపోయిందని అన్నారు. ఇందుకు ఆయన ఒక ఉదాహరణఇస్తూ,ఒకవర్తకుడు బ్లాక్ మార్కెట్ చేస్తున్న విషయం తెలియజేస్తూ జిల్లా కలెక్టర్‌కు తాను వ్రాసిన రహస్య లేఖ, ఆ బ్లాక్ మార్కెట్‌కు చేరినదని చెప్పారు.

చర్చను బుధవారానికి వాయిదా వేశారు.

కాంగో ప్రభుత్వాన్ని కూల్చేయత్నాలపై భద్రతామండలి ఖండన

కిరాయి సేనల సమీకరణకు ఏదేశాలూ అనుమతించరాదని విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, జూలై 11 (పి. టి. ఐ. ఎ. పి.)

కాంగో రిపబ్లిక్ ప్రభుత్వాన్ని కూలదోయటానికై కిరాయి సైనికుల సమీకరణకు తోడ్పాటు కొనసాగిస్తున్న దేశాలను ఖండిస్తూ భద్రతా మండలి నిన్న రాత్రి ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఇట్టి చర్యలను విరమించవలసిందనీ తమ భూభాగాలపై వాటికి స్థావరం లభించనీయవలదనీ తమ జాతీయులను ఆ దళాలలో చేరనీయవలదని కూడా భద్రతా మండలి అన్ని దేశాలను కోరినది.

ఇండియా, ఇథియోపియా మాలి, సైబీరియా దేశాలు సమష్టిగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతా మండలి ఆమోదించినది.

భద్రతామండలిచర్చలో ప్రసంగిస్తూ కాంగో ప్రాదేశిక సమగ్రతనువిచ్ఛిన్నం చేసే యత్నాలు, ఆఫ్రికామధ్య దక్షిణ ప్రాంతాలపై వలసదేశాల ఒత్తిడులలో అంతర్భాగమని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి అన్నారు. ఈచర్యలను ఖండించటం అవసరమని ఆయన అన్నారు.

తీర్మానంలో ఇలాఉన్నది. "కిరాయి సైనికుల సమీకరణకు అనుమతించే దానిని సహించే, ఇతరదేశాల ప్రభుత్వాలను కూలదోయటానికై వారికి తగిన సౌకర్యాలు కల్పించే పదేశాన్నియినా ఈ తీర్మానం ఖండిస్తున్నది.

అన్ని రాజ్యాల ప్రభుత్వాలు. తమ అధీనంలోని భూభాగాలను తమ జాతీయులను కాంగో ప్రభుత్వాన్ని కూలదోయటానికై ఈ విద్రోహ చర్యలకు కుట్రలు పన్నటానికి కిరాయి సైనికుల సమీకరణకు, శిక్షణకు, వారి రాకపోకలకు అనుమతించ రాదని తీర్మానం విజ్ఞప్తి చేసింది.

భద్రతా మండలి సమావేశానికి ఇథియోపియా ప్రతినిధి వె కొసెస్ అధ్యక్షత వహించారు.

కాంగో ప్రతినిధి ఇజమ్‌బూయిర్ ప్రసంగిస్తూ తమ దేశంలో ఏర్పడిన సంక్షోభం కేవలం అంతఃకలహం, సైనిక తిరుగుబాటు మాత్రమే కాదని. దానికి కొన్ని పశ్చిమరాజ్యాలప్రమేయం ఉన్నదని, పదేశాలలో జరిగిన కుట్రమల్లే ఈకల్లోలాలు ఏర్పడినవనీ అన్నారు.

బుకావూలో విదేశీ కిరాయి సైనికులు, సాయుధులైన కొందరు విదేశీయుల మద్దతుతో తిరిగిబాటు జరిగింది. విదేశీ కిరాయి సైనికుల దాడి జరిగనున్నట్టుగా జూలై మాసారంభంలోనే కాంగో ప్రభుత్వానికి తెలిసింది. అదాడి ప్రత్యేకించి కటాంగా ప్రాంతంపై జరుగుతుందని కూడా తెలిసింది.

కిసాంగని, బుకావూలలో కొందరు విదేశీయులు ఉన్నారు. వారిని పంపివేయాలని ప్రభుత్వం యత్నిస్తున్నది. దాడికై జరిగిన కుట్రలో ఈ విదేశీయులకు ప్రముఖ పాత్ర ఉన్నది.

కాంగోలో యూనియన్ మినియరీక్ గనులపైగలయాజమాన్యాన్ని తొలగించాలని తలపెట్టినఅధ్యక్షులుమోబుటూ నిర్ణయం అమలు జరుగకుండా నిరోధించటానికై లిఖ్‌నగరంలో ఆ కంపెనీ 78 మంది కిరాయి సైనికులను సమీకరించినట్లు "స్పెక్టర్" అనే బెల్జియం పత్రిక ప్రకటించిన విషయాన్ని ఆయన ఉదహరించారు.

కిరాయి సైనికులకు శీఘ్ర గతి ప్రయాణానుమతి పత్రాలు లభించాయి వారు "యాత్రికులుగా" బయలుదేరి పోర్చుగల్ రాజధాని లిస్బన్ చేరుకోవాలని పథకం వేసుకొన్నారు.

గత ఆగస్టులోనే వీరి సమీకరణ జరిగింది. సెప్టెంబర్ నాటికి వారు లిస్బన్ చేరారు. అక్కడి నుండి మరి ఎనిమిది రోజులకు కాంగోకు వయసమైనారు.

కిరాయి సైనిక దళాల నాయకులకు లిస్బన్‌లో శామన్ అనే వ్యక్తి ఆదేశాలిచ్చాడని కాంగో ప్రతినిధి వివరించారు.

రెవెన్యూ పద్దుకు అసెంబ్లీ ఆమోదం

(1వ పేజీ తరువాయి)

రికార్డు నుండి తొలగించాలని కోరారు.

ప్రతిపక్షానికి అవకాశం కల్పించరాదనేదే ముఖ్యమంత్రి సూచనలో ధ్వనిస్తున్నదని శ్రీ సి. వి. కె. రావు అన్నారు. గౌతు లచ్చన్న కూడా అదేఅభిప్రాయం ప్రకటించారు. ఆయతే దానిపై శ్రీ సి.వి.కె. రావు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను స్పీకర్ నిరాకరించారు.

తెలంగాణాలో సర్దేఖాస్ జాగీర్లను రద్దుచేయడం సాధారణమైన విషయం కాదని ఆతరువాత మంత్రి మళ్ళీ ప్రసంగిస్తూ 40వేల చదరపుమైళ్ళు అయిన ఆ ప్రాంతంలో దాదాపు సగం మేరకు ఆ చర్య వర్తించింది. 11,259 ఎస్టేట్‌లో 147ఎస్టేట్లను మాత్రమే ఇంకా స్వాధీన పరచుకొనవలసి ఉన్నది.భూకమతాల గరిష్టపరిమితులను ప్రస్తావిస్తూ చట్టం ప్రకారం పరిమితిని మించిన భూమి ఉజ్జాయింపుగా 80 వేలఎకరాలు ఉంటుందని తేలినట్టు మంత్రి చెప్పారు. సర్వేజరుగుతున్నది. చట్టం ప్రకారం 24.805 మంది భూకామందులు తమ ఆస్తి వివరాలను అందజేశారు. తెలంగాణాలో సేకరించినసమాచారంప్రకారం 8 లక్షల 80 వేల మంది కౌల్దారుల హక్కులకు రక్షణ లభించినది. 18 620 మంది కౌల్దారులు భూమికి డబ్బు చెల్లించి భూకామందులైనారు. ఇక తీసుకోవలసిన ప్రముఖమైన చర్యలు ఇనాములను రద్దు చేయడమే దానికి కూడా ఒక బిల్లును రూపొందించాయి. రాష్ట్రపతి ఆమోదంలభించవలసి ఉన్నది. అయితే అటువంటి 8 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నదని మంత్రి చెప్పారు.

ఆంధ్రా ప్రాంతంలోని కౌల్దారుల హక్కుల రక్షణకు కూడా త్వరలోనే శాసనం తీసుకురానున్నట్టు మంత్రి చెప్పారు.

భూవిభజన నిరోధం పకీరణచట్టం క్రింద పడున్నర లక్షల ఎకరాల విషయంలో ఇప్పటికే చర్యలు గైకొనడం జరిగింది. నిధుల కొరతవల్ల 1964లో ఆ కార్యక్రమం ఆగిపోయింది. కరువు నివారణా చర్యలు పూర్తిగా గైకొనలేక పోవడానికి ఆర్థికఇబ్బందులుకూడా కారణమని ఆయన చెప్పారు.

భూమి శిస్తు

అదనపు శిస్తు చట్టం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడంతో మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ,పాలక వ్యవస్థ తారుమారైపోయింది. ఇప్పుడే చేయాలనే దానిని జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

రెవెన్యూ పద్దులపై స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి వోటింగ్ జరపనుండగా శ్రీయుతులు గౌతు లచ్చన్న, నాగిరెడ్డి తాము ప్రసంగించ తలచినట్టు చెప్పారు.

భూనిశిస్తును రద్దు చేసే విషయంలో ప్రభుత్వం "మొండి" వైఖరిని అనుసరించడం వల్ల భూసంస్కరణల అమలు తీరుపట్ల నిరసనగా తాము వాకౌట్ జరుపుతున్నట్లు ఆనాయకులు ఇరువురు ప్రకటించారు. రెవెన్యూ మంత్రి ప్రతిపాదించినపద్దులను వోటింగ్‌కు పెట్టగానె నేషనల్ డెమక్రాట్స్, ఉభయ కమ్యూనిస్టు పార్టీల సభ్యులూ, రిపబ్లికన్, జనసంఘ్‌పార్టీల సభ్యులూ కొంత మంది ఇండిపెండెంట్లు వాకౌట్ చేసారు.

ఆ తరువాత తిరిగి సభకువచ్చి విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

2 రోజులు మాత్రమే

ఎస్. వి. ఆర్. ఫిలిమ్స్ వారి

చదరంగం

దర్శకత్వం: ఎస్. వి. రంగారావు సంగీతం: టి. వి. రాజు

శ్రీ ఎస్. వి. రంగారావు, జమున, హరనాథ్, భూపాల్, అంజలీదేవి.

(8 ఆటలు మాత్రమే)

దీపక్ హైద్రాబాద్ | సెలెక్టు బొల్లారం | వెంకటలక్ష్మి ఖమ్మంమెట్టు

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—పూర్ణా రిలీజ్—

జూలై 14 శుక్రవారం ఉదయం 11 గంటల ఆటతో ప్రారంభం

హాస్య శృంగార రసప్రధానమైన మహోజ్వల జానపద చిత్రం!

గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు

దేవుని గెలిచిన మానవుడు

కా॥ కాంతారావు, రాజనాల, మిక్కిలినేని, చలం, వేణుమాధవ్, మోదుకూరి సత్యం, వాణిశ్రీ, గీతాంజలి, విజయలలిత, సరస్వతి, ఛాయాదేవి, మాలతి మొ॥

నిర్వహణ: ఎస్. భావనారాయణ దర్శకత్వం: హనుమ్సారికృష్ణమూర్తి సంగీతం: రాజన్-నాగేంద్ర

ఒకే పర్యాయం

దీపక్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్ | సరోజ్ వరంగల్

శుక్రవారం 14 నుండి ఆదివారం 16 వరకు రోజూ 4ఆటలు: 11-00, 2-30, 6-00, మరియు 9-30

--పూర్ణా రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!



ఒకే పర్యాయం

కమల్, రీగల్ హైద్రాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 9-30, 6-00, 9-30

మరియు

రామా వరంగల్ | సుందర్ ఖమ్మంమెట్టు | అశోక్ నిజామాబాద్

—దివ్యదత్త రిలీజ్

ఆకాశవాణి

గురువారం — 13-7-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)
[89.42 మీ (8355 కిలోసైకిళ్లు)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]
[49.02 మీ (6120 కిలోసైకిళ్లు)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు]
[42.02 మీ (71.40 కిలోసైకిళ్లు)
మ॥ 1.30 నుండి 2.30 వరకు]
[62.50 మీ (4800 కిలోసైకిళ్లు)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు]

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడవరి 7-30సంస్కృత పాఠం 7-45 సుగంధసంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవరి 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

11-45 ఉన్నతపాఠశాలలకు12-05 ప్రసార సమాప్తి.

మ॥12-30కార్మికుల కార్యక్రమము 1-00 లలితా పంచసధన్: గాత్రం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. నిలయ విద్యాంసుడు వయొలిన్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు5-35 గ్రామలక్ష్మి (విజయవాడనుండి కిలే) 5-50 బాలవిహార్ (విజయవాడవలె) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 శ్రాంతిపథం (విజయవాడ నుండి కిలే) 7-45 రాగం, తానం, పల్లవి (విజయవాడనుండి కిలే) 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 9-30 అఖిలభారత నాటకకార్యక్రమము (తెలుగు) 10-00 లలితా పంచసధన్ గాత్రం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోసైకిళ్లు)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసైకిళ్లు)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసైకిళ్లు)
మ॥ 2-00 అలిబాబా 2-15 వృందం శంకరనాయ్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మరాఠి గీతాలు 2-30 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-50 లలిత సంగీతం (ఉర్దూ) 3-00 ప్రసార సమాప్తి.

8-00 ప్రసంగం (హిందీ) 8-15 చిత్రపటే 8-45 నగరవాణి నగరంలో ఈవారం 9-00 కె.ఎమ్. జాగ్ 9-15ఉర్దూలోవార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)
ఉ॥6-00వందేమాతరం,శుభోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులోవార్తలు 7-15 కె. కన్నన్ వేణువు 7-30 సంస్కృత పాఠము 7-45 సంగీత శిక్షణ: దేశభక్తి గేయం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అరుంధతి సర్కార్: గాత్రం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) 1-00 కె. కన్నన్ వేణువు 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15వాద్యబృందము 6-25 ప్రకటింపబడును 6-30 పంటసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట (హైదరాబాద్ నుండికిలే) 7-30ప్రశాంతి పథం 7-45 రాగం,తానం,పల్లవి8-40 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములోవార్తలు9-15 ఢిల్లీ నుండి కిలే9--30 అఖిలభారత రూపక కార్యక్రమము 10-00 అరుంధతి సర్కార్: గాత్రం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన,ప్రసార సమాప్తి.

విద్యుచ్ఛక్తిపద్దుపైచర్చ

(1వ పేజీ తరువాయి)

ఉత్పత్తి అవుతున్నప్పటికి ఈ జిల్లాకు విద్యుచ్ఛక్తి సరఫరాలో న్యాయమైన వాటా లభించడంలేదని శ్రీ కె. శాంతయ్య (కాం) విర్యాదు చేశారు. ఈ జిల్లాలో వందకంటె తక్కువ గ్రామాలకే విద్యుచ్ఛక్తి లభించిందని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి సరఫరాలో పక్షపాతం

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడంలో పక్షపాతం చూపుతున్నారని శ్రీ జి. వెంకటరెడ్డి (సి. డి. పి.) అన్నారు. విద్యుచ్ఛక్తి సరఫరా లైనుల ప్రక్కనే ఉన్న గ్రామాలకు ఇవ్వకుండా ఇతర గ్రామాలకు ఇస్తున్నారని ఆయన అన్నారు.

మద్రాసు రాష్ట్రంలోని సైలేలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తిలో మన రాష్ట్రానికి వాటా ఇప్పించాలని కేంద్రాన్ని మరొకసారి కోరాలని శ్రీ పూల సుబ్బయ్య (మి.శ) సూచించారు. మన రాష్ట్రంలోని మిగులు ఆహార ధాన్యాలను ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్టుగానే, ఇతర రాష్ట్రాలలోని మిగులు విద్యుచ్ఛక్తిని మన రాష్ట్రానికి ఇప్పించాలని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసేపథకాల అమలులో వెనుకబడిన ప్రాంతాలకు తగినంతప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ ఎస్. అప్పలనాయుడు (కాం) కోరారు.

రాష్ట్రం నిజంగా అభివృద్ధి సాధించాలంటే ఇతరవిషయాలన్నిటికంటే విద్యుచ్ఛక్తికి అధికప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ తరిమెల నాగిరెడ్డి (అ.క.) అన్నారు. విద్యుచ్ఛక్తి వినియోగంలో మనరాష్ట్రం 16 వ స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు. మన ప్రభుత్వానికి అప్పటికి కూడా 20 వ శతాబ్దపు పారిశ్రామిక దృక్పథం అలవడలేదనీ, ఈ నాటికి మధ్యయుగంనాటి రాజరికపు మనస్తత్వంతోనే వ్యవహరిస్తున్నదనీ ఆయన విమర్శించారు.

ఉత్పాదనా శక్తిలేని పథకాలన్నిటికైనా నాలుగైదు సంవత్సరాల వరకు ఖర్చుపెట్టడం మానివేసి ఆ ధనాన్ని విద్యుచ్ఛక్తి పథకాలకు వినియోగించాలని ఆయన సూచించారు.

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అధికధనం కేటాయించడం అవసరమని శ్రీ ఆర్. వి. రామశేషయ్య శ్రేష్ఠి(కాం)కోరారు వ్యవసాయోత్పత్తిని అధికంచేయడానికి ఇదొక్కటే మార్గమని ఆయనఅన్నారు.

తాజ్‌మహల్-మల్లేపల్లి, హైద్రాబాద్

నేడు, రేపు, మా॥ 12-30కు మ్యాట్నీ

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్

గుడిగంటలు

ఎన్.టి.రామారావు,కృష్ణకుమారి

నడుపలి "శాంతి నివాసం"

అంజలి జనరల్ బజార్, సికింద్రాబాద్ ఫోన్: 74315

రోజూ ఉదయం 10-30 ఆట

కాలాంతకుడు

రేట్లు: 0.50,1.00,1.40,1.80

నేడే చూడండి!

ఆబాలగోపాలాన్ని ఆకర్షిస్తున్న అద్భుతమైన పౌరాణికచిత్రం

"శ్రీకృష్ణ మహిమ"

ప్రముఖ నటీనటులు

సాంకేతిక నిపుణులు సృష్టించిన కళాఖండం

ప్రభాత్ హైద్రాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—మేఘదూత రిలీజ్

(TRUPIX)

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.P. Editor: Gora Sastry.